నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
26 సోమవారం ఆగస్టు 2024 పేజీలు 08


# ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి



పులివెందుల అర్బన్ మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణ పరిధిలోని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి నివాసంలో ఆదివారం ప్రజా దర్బార్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాంగోపాల్ రెడ్డి ని కలవడానికి వచ్చిన ప్రజలతో వారి సమస్యలు అడిగి తెలుసుకుని పలు వినతులు స్వీకరించి సమస్యలపై సంబంధిత అధికారులకు సిఫారసు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఏ కష్టం వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కార మార్గం చూపేందుకు కృషి చేస్తానని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు వారి చెంతకు చేరేందుక అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని, గత ప్రభుత్వంలో అర్హత లేని వారి అందరికీ ప్రభుత్వ పథకాలు అందించారని, అర్హత ఏ ప్రమాణంగా తెలుగుదేశం ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రజలు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత సాధనతోనే కుటుంబాల ఆర్థిక పరిపుష్టి

## జిల్లా కలెక్టర్ శివశంకర్‌లో తేటి



కడప కలెక్టరేట్. మేజర్‌న్యూస్, మహిళా సాధికారత సాధన తోనే కుటుంబాల ఆర్థిక పరిపుష్టితో పాటు సమాజం అభివృద్ధి పథంలో నడుస్తుందని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. ఆదివారం మహారాష్ట్రలోని జెల్గాన్ నుంచి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "లఖ్ – పతి దీదీ' కార్యక్రమం కింద మహిళలను సత్కరించే కార్యక్రమాన్ని వర్చువల్ విధానంలో దేశవ్యాప్తంగా దేశ ప్రధాని నరేంద్రమోడీ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి మాట్లాడుతూ. మహిళా సాధికారత సాధనతోనే కుటుంబాల ఆర్థిక పరిపుష్టితో పాటు సమాజం ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. మహిళల స్వయంసమృద్ధి కోసం.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి మహిళా సద్వినియో గం చేసుకుని ఆర్థికంగా ఎదిగి.. లక్షాధికారి కావాలని ఆకాంక్షించారు. లఖ్ – పతి దీదీ కార్యక్రమాన్ని దేశ ప్రధాని నరేంద్రమోడీ తీసుకురావడం మహిళల అదృష్టం అని ఈ కార్యక్రమం కింద మహిళలను లక్షాధికారులను చేయాలని, వారిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని ప్రధాని సంకల్పించడం అభినంద నీయం అన్నారు. ప్రభుత్వం అందించిన లక్ష రూపాయల రుణాన్ని సద్వినియోగం చేసుకుని. తమకు నైపుణ్యం ఉన్న రంగంలో యూనిట్లకు ప్రారంభించి జీవనోపాధి పెంచుకునేలా చూడాలన్నారు. లఖ్-పతిదీదీ అంటే ఒక లక్ష రూపాయలు (రూ.1,00,000) లేదా అంతకంటే ఎక్కువ వార్షిక కుటుంబ ఆదాయాన్ని ఆర్జించే ఒక స్వయం-సహాయక సంఘం సభ్యురాలని, ఈ ఆదాయం సగటు నెలవారీ ఆదాయం పదివేలు మించి ఉండేటట్టు, తద్వారా ఇది స్థిరంగా ఉంటూ, కనీసం నాలుగు వ్యవసాయ ఋతువులు, లేదా వ్యాపారాలకు వర్తిస్తుందన్నారు. మహిళలు తమ ఆదాయం కోసం మాత్రమే కాకుండా, స్థిరమైన జీవనోపాధి పద్ధతులను (వ్యవసాయం లేదా వ్యవసాయేతర లేదా సేవల రంగం), వనరులను సమర్థవంతంగా నిర్వహించడం మంచి జీవన ప్రమాణాన్ని మెరుగుపరుచుకోవడం కోసం ఈ కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పిడి ఆనంద్ నాయక్, ఎల్డిఎం జనార్ధనం, స్వయం సహాయక సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు

# 24 గంటలు అమ్ముతాం

## మమ్మల్ని ఎవరు రా ఆపేది?




# రాజంపేటలో మార్నింగ్ కిక్.. ఏటీఎంల బార్లు, నా పట్టించుకునే నాధుడే కరువాయే... ఇష్టారాజ్యంగా అమ్మకాలు... ఎప్పుడు కావాలన్నా అందుబాటులో మద్యం చోద్యం చూస్తున్న అధికారులు...

అన్నమయ్య జిల్లాబ్యూరో, మేజర్ న్యూస్‌బీ ఎక్కడైనా ఒక షాపుకు ఒక టైమింగ్ ఉంటుంది. ఆ సమయాల్లోని అమ్మకాలు జరుపుకుంటారు. టీ షాపులకు కూడా ఉదయం ఐదు గంటల నుండి రాత్రి 10 గంటల వరకే పట్టణంలో అనుమతిని ఇస్తారు. మిగిలిన టైం లో రెస్టారెంట్లు కానీ, ఎటువంటి దుకాణాలు కూడా తెరవడానికి వీలులేదు. కేవలం అత్యవసర మందులు షాపులకు మాత్రమే అనుమతి ఉంటుంది. అయితే రాజంపేట పట్టణంలో మాత్రం కొన్ని మందుల షాపులు మాత్రం 24 గంటలు అమ్మకాలు చేపడుతున్నాయి. పొరపాటున మీరు ఏ మందులు షాపులో అనుకునేరు. అదేనండి మందు బాబులకు కిక్ ఇచ్చే వైన్ షాపులు. మరి అన్ని దుకాణాలు బంద్ అయిన మరి ఈ మాయదారి మత్తు దుకాణం మాత్రం ఎందుకు బందు కావడం లేదు అంటే దానికి ఒక్కొక్కరు ఒక్కో సమాధానం ఇస్తున్నారు. మరి ప్రభుత్వం నిబంధనల ప్రకారం నిర్ణీత వ్యవధిలో అమ్మకాలు జరపాలని ఆదేశాలు ఉన్న మరి ఆదేశాలను తుంగలో తొక్కి అమ్మకాలు జరుపుతూ బహిరంగంగానే వ్యాపారాలు కొనసాగిస్తుంటే మరి పట్టించుకోవాల్సిన సంబంధిత అధికారులు ఎందుకు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు.

### బార్లకు భరోసా ఇస్తున్నది ఎవరు?

రాజంపేట ల ఉన్న బార్లు నిరంతరం ద్వారాలు బార్లా తెరిచి అమ్మకాలు జరుపుతున్న ఆ బార్లకు భరోసా ఇస్తున్న బాసులు ఎవరు అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇడ్లీ అమ్ముకునే తోపుడు పండ్లను కూడా 11 దాటితే



ఉంచని అధికారులు మరి ఈ బార్లను మాత్రం ఎందుకు నిరంతరం తెరిచి ఉంచుతున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. మరి మత్తు మాయకు వత్తాసు పలుకుతున్నారో లేక మామూళ్ల మత్తులో తూగుతున్నారు అర్థం కావడం లేదు కానీ రాజంపేటలో మాత్రం బార్లు యజమానుల పరిస్థితి మూడు పువ్వులు ఆరు కాయలు కొనసాగుతుంది. అసలు ఎవరైనా వెళ్లి ప్రశ్నిస్తే 24 గంటలు అమ్ముతాం మమ్మల్ని ఎవడ్రా ఆపేది అంటూ ఒక డైలాగు మాత్రం జబర్దస్త్ గా విసురుతున్నారు. మరి అంత భరోసా నిబంధనలను పాటించని బార్లకు 7లో

# బ్రహ్మం సాగర్ ను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బ్రహ్మ సాగర్ డ్యామ్ ను బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయ మ్మ, టీడీపీ బద్వేల్ నియోజక వర్గ ఇన్‌చార్జి రితిష్ రెడ్డిలు ఆదివారం పరిశీలించారు. బ్రహ్మ సాగర్ డ్యామ్ నుండి బద్వేల్ మున్సిపాలిటీకి నీళ్లను తరలిస్తున్న మోటార్లను పరిశీలించడం జరిగింది. వీరివెంట స్థానిక తెలుగుదేశం నాయకులు ఎస్సార్ శ్రీనువాసులరెడ్డి, బోలా శ్రీనివాసులు,శ్రీరాములు పురుషోత్తం, సురేంద్ర బద్వేల్‌కు చెందిన తెలుగుదేశం నాయకులు తదితరులు ఉన్నారు.

# పొలతల ఈ.ఒ.గా బాధ్యతలు తీసుకున్న కృష్ణ నాయక్

పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్: పెండ్లిమర్రి మండలం గంగన్న పల్లె పంచా యతీ కొలతల క్షేత్రంలోనీ శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానం ఈవోగా కృష్ణ నాయక్ బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఆలయ ప్రాంగణంలో ఎక్కడ పారి శుద్ధ్యం లోపం లేకుండా అన్ని ప్రాంతాలను శుభ్రం చేస్తున్నామని వ్యర్థ పదార్థాలను ఎక్కడ పడితే అక్కడ వేయకూడదని వాటికి చెత్తబుట్టలను ఏర్పాటు చేశామన్నారు మల్లేశ్వర స్వామి దేవస్థానం ఆలయంలో ప్లాస్టిక్ కవర్లను నిషేధించడం జరిగింది. ఎవరు ప్లాస్టిక్ కవర్లు తీసుకురాకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## రిసెప్షన్ వేడుకల్లో వైకాపా నాయకులు



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్:పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని ఎస్సీ ఎస్సార్ ఫంక్షన్ హాల్ నందు ఆదివారం అన్నారెడ్డి సుధాకర్ రెడ్డి కుమారుడు రిసెప్షన్ వేడుకల్లో వైకాపా శ్రేణులు హాజరయ్యారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా అన్నా రెడ్డి సుధాకర్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప కౌన్సిలర్ కోడి రమణ ఇతర వైకాపా నాయకులు హాజరై నూతన వధూవరులైన అన్నా రెడ్డి ప్రశాంత్ రెడ్డి రోహిణి లను ఆశీర్వచనాలు అందించి అన్నారెడ్డి సుధాకర్ రెడ్డి ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అన్నా రెడ్డి సుధాకర్ రెడ్డి బంధుమిత్రులు వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు-2024 పోస్టర్ల ఆవిష్కరణ

### మనం మరణించిన మన నేత్రం ప్రపంచం చూస్తుంది వైయస్ మనోహర్ రెడ్డి



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణం లోని స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం ఆధ్వర్యంలో జాతీయ నేత్ర దాన పక్షోత్సవాలు -2024 మునిసిపల్ ఇన్‌ఛార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మునిసిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిన్నప్ప, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ల చేతులమీదుగా పోస్టర్ లు ఆవిష్కరణ చేసి కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం మునిసిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిన్నప్ప లు తమ మరణానంతరం నేత్రదానం చేసేందుకు ముందుగా వారి పేర్లు నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ కోడి రమణ, అంకాలమ్మ దేవాలయం కమిటీ చైర్మన్ ప్రసాద్,వైసీపీ నాయకులు హాల్ గంగాధర్ రెడ్డి, శ్రీ రాజా కళా నిలయం డాన్స్ మాస్టర్ రాజా, స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉపాధ్యక్షురాలు అనూష, ప్రధాన కార్యదర్శి హేమలత, డైరెక్టర్లు విజయ, రాజు, నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆవుల, పందుల యజమానులకు హెచ్చరిక

బద్వేల్ రూరల్ మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ పురపాలక శాఖ మంత్రి గారి ఆదేశాల మేరకు సెప్టెంబర్ 10 వ తారీఖు లోపల మీ ఆవులను బయటకు వదలకుండా మీ పరిసర ప్రాంతా %ఖీజ%లలోనే ఉంచుకోవలెను అలా ఆవుల యాజమానులు చేయని యెడల పదవ తారీఖు తర్వాత మీ ఆవులను మున్సిపాలిటీ వారే పట్టించి గోశాలలకు తరలించబడును, అలాగే బద్వేల్ పట్టణ పరిధిలో ఉన్న పందుల యజమానులకు కూడా తెలియజేయడమేమనగా మీ పందులను బద్వేల్ మున్సిపాలిటీకి ఐదు కిలోమీటర్ల దూరంలో ఎక్కడైనా పందులు కనిపించకుండా ఉండే పరిసర ప్రాంతాల్లో పెంచుకోవాలని అట్లా లేనియెడల సెప్టెంబర్ 20 తారీఖు నుంచి 30 తారీఖు లోగా మీ యొక్క పందులను మున్సిపాలిటీ వారే పట్టించి దట్టమైన అడవులలో వదలపడునని తెలియజేయడము అయినది.

## మనిషి మరణించిన ఈ లోకం చూపించేది నేత్రం

### సీఐలు జీవన్ గంగాధర్ బాబు, రమణలు



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : డి.యస్.పి కార్యాలయం ఆవరణలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం ఆధ్వర్యంలో జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు 2024 పోస్టర్ లు ఆవిష్కరించిన పట్టణ సీఐ జీవన్ గంగాధర్ బాబు, రూరల్ సీఐ రమణ, పట్టణ ఎస్ఐ నారాయణ లు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనిషి మరణానంతరం మట్టి లో కలిసిపోయే నేత్రాలు దానం చేయడం ద్వారా అంధత్వం తో బాధపడుతున్న అంధులకు చూపు ఇవ్వడం తో పాటు మనిషి మరణించిన ఈ లోకాన్ని చూసే బృహత్కార్యం దేవుడు మనిషికి ఇచ్చిన గొప్ప వరం అని ప్రతి ఒక్కరు నేత్రదానం పైన అవగాహన కలిగి ప్రతి కుటుంబం కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు మరణించిన సమయంలో కుటుంబ సభ్యులు సమయస్ఫూర్తి తో సరైన సమయానికి స్పందించి నేత్రదానం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంద న్నారు. ఈ కార్యక్రమంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, శ్రీ రాజా కళా నిలయం డాన్స్ మాస్టర్ రాజా, సేవాసమితి బృందం అనూష, హేమలత, విజయ, సూర్య డిజిటల్స్ ఇజ్రాయెల్, రాజు, నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక స్పృహకు నిదర్శనం 'మాడభూషి' కవిత్వం

### కవి కొండ్రెడ్డి వెంకటేశ్వరరెడ్డి



కడప కల్చరల్, మేజర్‌న్యూస్: సమాజిక దృక్పథంతో అనేక కవితా సంపుటాలను వెలువరించిన ఆచార్య మాడభూషి సంపత్కు మార్ కవిత్వం సామాజిక స్పృహకు నిలయమని ప్రముఖ కవి, విమర్శకులు కొండ్రెడ్డి వెంకటేశ్వరరెడ్డి పేర్కొన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి. బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం నిర్వహిస్తున్న 'నెలనెలా సీమ సాహిత్యం' కార్యక్రమంలో భాగంగా ఆదివారం బ్రౌన్‌శాస్త్రి సమావేశ మందిరంలో 135వ సదస్సు నిర్వహింపబడిరది. ఈ కార్యక్రమంలో 'ఆచార్య మాడభూషి సంపత్ కుమార్ జీవితం–సాహిత్యం' అనే అంశంపై కొండ్రెడ్డి వెంకటేశ్వరరెడ్డి ప్రసంగించారు. ఆయన తన ప్రసంగంలో సంపత్‌కుమార్ శ్రీనివాసాచార్యులు, పట్టమ్మ దంపతులకు చిత్తూరు జిల్లా దేవళంపేట, కమ్మపల్లె గ్రామంలో జన్మించారని, ఆయన మద్రాసు విశ్వవిద్యాలయంలో ఎం.ఎ తెలుగు చదివారని, 1986లో అక్కడే ఆచార్య జి.వి.ఎస్.ఆర్.కృష్ణమూర్తి గారి పర్యవేక్షణలో 'ఎరుకల తమిళ బంధువాచకాలు– సామాజిక భాషాశాస్త్ర విశ్లేషణ' అనే అంశంపై ఎం.ఫిల్ డిగ్రీ పొందారని, ఆచార్య చల్లా రాధాకృష్ణ శర్మ గారి పర్యవేక్షణలో 'ఎరుకల భాషకు వర్ణనాత్మక వ్యాకరణం' రాసి మధురై కామరాజు విశ్వవిద్యాలయం నుంచి 1990లో డాక్టరేట్ పట్టా పొందారన్నారు. 'మధుర రామనాథపురం జిల్లాలో తెలుగు భాష, జానపద సాహిత్యం' అనే అంశంపై యు.జి.సి.ప్రాజెక్టు కోసం పరిశోధన చేశారన్నారు. మద్రాసు విశ్వవిద్యాలయం తెలుగుశాఖ నుండి 2015లో 'అత్యాధునిక ఆధునిక తెలుగు కవితా దృక్పథాలు' అనే అంశంపై పరిశోధన చేసి డి.లిట్ పట్టాను పొందారన్నారు. సంపత్ కుమార్ 1989 నుండి 12 సంవత్సరాలపాటు పత్రికా రంగంలో వివిధ హోదాల్లో పనిచేశారని చెప్పారు ఈ కార్యక్రమం ప్రారం భంలో వక్త కొండ్రెడ్డి వెంకటేశ్వరరెడ్డిని పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి, ఆచార్య టి.రామప్రసాదరెడ్డి, ఆచార్య పి.రమాదేవి, కొండ్రెడ్డి నాగిరెడ్డి, పి.వెంకటేశ్వరరెడ్డి, సహాయ పరిశోధకులు డా చింతకుంట శివారెడ్డి, గ్రంథాలయ సహాయకులు ఎన్.రమేశ్‌రావు, జూనియర్ అసిస్టెంట్లు ఆర్.వెంకటరమణ, ఎం.మౌనిక, కొత్తపల్లె రామాంజనేయులు, డా.ఎస్.రాజగోపాలరెడ్డి, డా.చెన్నకేశవరెడ్డి, శివారెడ్డి, నాగబాబు, కరీముల్లా, సాయిబాబా తదితరులు సత్కరించారు. కార్యక్రమంలో పరిశోధన కేంద్రం సలహామండలి సభ్యులు జానమద్ది విజయభాస్కర్, పల్లె విజయ్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆవుల, పందుల యజమానులకుహెచ్చరిక జారీ చేసిన బద్వేలు మున్సిపాలిటీ కమిషనర్



గోపవరం మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ పురపాలక శాఖ మంత్రి ఆదేశాల మేరకు బద్వేలు మున్సిపాలిటీ కమిషనర్ వి.వి నరసింహారెడ్డి మాట్లాడుతూ బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో అన్ని వార్డు విధులలో రోడ్ల పైకి గాని ఆవుల పందుల యాజమానులకు హెచ్చరిక జారీ చేస్తూ సెప్టెంబర్ 10వ తారీఖు లో పల మీ ఆవులను బయటకు వదలకుండా మీ పరిసర ప్రాంతా లలోనే ఉంచుకోవలెను అలా ఆవుల యాజమానులు చేయని యెడల పదవ తారీఖు తర్వాత మీ ఆవులను మున్సిపాలిటీ వారే పట్టించి గోశాలలకు తరలించబడును, అలాగే బద్వేల్ పట్టణ పరిధిలో ఉన్న పందుల యజమానులకు కూడా తెలియజేయడమేమనగా మీ పందులను బద్వేల్ మున్సిపాలిటీకి ఐదు కిలో మీటర్ల దూరంలో ఎక్కడైనా పందులు కనిపించకుండా ఉండే పరిసర ప్రాంతాల్లో పెంచుకోవాలని అట్లా లేనియెడల సెప్టెంబర్ 20 తారీఖు నుంచి 30 తారీఖు లోగా మీ యొక్క పందులను మున్సిపాలిటీ వారే పట్టించి దట్టమైన అడవులలో వదలపడునని తెలియజేయడము అయినది.

## విరిసిన ఆణిముత్యాలు

## పెండ్లిమర్రి మండలానికి వన్నెతెచ్చిన క్రీడాకారుడు



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ వాలీబాల్ పోటీలలో కడప జిల్లా తిప్పిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన బి.శ్రీకాంత్ అనే విద్యార్థి క్రీడలలో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి పెండ్లిమర్రి మండలాన్ని గుర్తింపు తెచ్చారంటే మన మండలానికి గర్వకారణం అటు తల్లిదండ్రులను ఇటు ఉపాధ్యాయు లకు గౌరవాన్ని మంచి పేరును తీసుకొచ్చి క్రీడల్లో తన సత్తా చాటడం అభినందనీయమని మండల ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు. దేశానికి ఇలాంటి క్రీడాకారులు ఎంతో అవసరమని ఇలాంటి విద్యార్థులను మరింత నైపుణ్యం సాధించేలా శిక్షణ ఇస్తే ఇతర దేశాల్లో కూడా మంచి స్థానం తీసుకొస్తారని ప్రజల అభిప్రాయపడుతున్నారు నేపాల్ దేశంలోని ఫొక్ర పట్టణములో అంతర్జాతీయ వాలిబాల్ లో మురిసిన మూడు ఆణిముత్యాలలో ఒక ఆణిముత్యము కడప జిల్లా పెండ్లిమర్రి మండలం తిప్పిరెడ్డిపల్లి గ్రామ మునకు చెందిన బి. శ్రీకాంత్ మన ఆణిముత్యం బి.శ్రీకాంత్ క్రీడల్లో మరింత ఉన్నత సాయి శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా శ్రీ మల్లేశ్వర స్వా మి దేవస్థానం తరపున మాజీ ఇ.ఓ. కే. శ్రీనివాసులు టిడిపి నేత సింగపూర్ రాజారెడ్డి, దేవస్థాన సిబ్బంది హర్షధ్వానాలు

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు

### సిఐ శ్రీనివాసులు



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : కడప జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు పోరుమామిళ్ల సర్కిల్ పరిధిలో మందుబాబులు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవని సిఐ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలన్నారు. ద్విచక్ర వాహనాలలో ముగ్గురు లేదా నలుగురు వెళ్ళరాదు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలను నడపాలన్నారు. మైనర్ పిల్లలకు తల్లిదండ్రులు ద్విచక్ర వాహనాలు ఇవ్వరాదన్నారు. వారు తెలిసి తెలియక వాహనాలు వేగంగా నడపడం వలన ప్రమాదాలు జరగవచ్చు అన్నారు. యువత మద్యం, గంజాయి తదితర మత్తు పదార్థాలకు బానిస కాకూడదు అన్నారు.

## స్థానిక వారాహి డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో డి.గుర్రప్ప నాయుడుకు సన్మానం




పీలేరు మేజర్ న్యూస్ స్థానిక శ్రీ వారాహి డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో మాస్ అసోసియేట్ ఫర్ పూర్ అధ్యక్షులు శ్రీ డి.గుర్రప్ప నాయుడుకు శనివారం ఘనంగా సన్మానించడం జరిగినదని.ఈ సందర్భంగా సంస్థ అధి నేత్రి అందగల నాగలక్ష్మీ మాట్లాడుతూ ఈ తరం పిల్లలకు దేశభక్తి పాటలు, నృత్య ప్రదర్శన, భారత నాట్యం ,కోలాటం, జానపద గేయం వంటి అంశా లపై అవగాహన కల్పించడం కోసమే కార్యక్రమం నిర్వహించారని. ఈ నెల 18వ తేదీ ఆదివారం తిరుపతిలోని విశ్వం హైస్కూల్ నందు దేశ భక్తి, భరత నాట్యం, కోలాటం, జానపదం సెమీ క్లాసికల్ అంశాల్లో నృత్య ప్రదర్శన చేసిన చిన్నారులకు గుర్రప్పనాయుడు చేతుల మీదనే బహుమతులను అందజేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో కొత్తపేట జూనియర్ కళాశాల అధ్యాపకులు శ్రీ అశోక్ , విద్యార్థులు ఎమ్.చరణ్య, ఏ. జాహ్నవి, కె.మల్లీశ్వరి, వర్షణి, రెడ్డి లహరి, దీక్షిత, సుబ్బలక్ష్మీ ,ధన్యశ్రీ, మరియు తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

## నరసింహారెడ్డి మృతికి సంతాపం



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: మండల వైస్ ఎంపీపీ కొమ్మూరు సుమిత్ర దేవి భర్త కొమ్మూరు నరసింహ రెడ్డి అనారోగ్యంతో మరణించగా నరసింహారెడ్డి మృత దేహానికి వైయస్ఆర్ సీపీ సీనియర్ నాయకులు పార్టీ మండల కన్వీనర్ వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి పూలమాల వేసిన వాళ్లకి ఇచ్చారు ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ సీపీ పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి చీర్ల దుర్గా నాగేంద్ర మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ టంగుటూరు కృష్ణారెడ్డి కొమ్మూరు శ్రీనివాస్ రెడ్డి టంగుటూరు సుధాకర్ రెడ్డి,టంగుటూరు రాజశేఖర్ రెడ్డి ఎంపీటీసీలు వత్తలూరు రోహిణి కుమార్ రెడ్డి గిరిబాబు నాయుడు గోగడ దుర్గాప్రసాద్ వైఎస్ఆర్సిపి నాయకులు కొమ్మూరు ఉమా శంకర్ రెడ్డి నూక వెంకట సుబ్బారెడ్డి అమర్నాథ్ రెడ్డి వెంకటసుబ్బారెడ్డి వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలి : సిపిఎం

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా,మదనపల్లె పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఆదివారం మదనపల్లి అభివృద్ధి వేదిక నాయకులు హరిశర్మ, కృష్ణమూర్తిలతో కలసి విలేకరులతో మాట్లాడారు.మదనపల్లి పట్టణంలో ట్రాఫిక్ టెర్రర్ దడపుట్టిస్తోందన్నారు.పెరుగుతున్న జనాభాకు తోడుగా వాహనాల సంఖ్య పెరుగుతోందని అందుకు అనుగుణంగా రోడ్లు విస్తరించకపోవడంతో ట్రాఫిక్ సమస్య తీవ్రతరమైందన్నారు.మదనపల్లి మున్సిపాలిటీగా ఏర్పడక ముందు ఉన్న రోడ్లే ఇప్పటికీ ఉన్నాయని,ఈ రోడ్లు సైతం ఆక్రమణలకు గురికావడంతో పట్టణ ప్రజలకు ఇక్కట్లు తప్పడం లేదన్నారు.పెన్షనర్ల స్వర్గధామంగా పేరుగాంచిన మదనపల్లె పట్టణం నేడు ట్రాఫిక్ సమస్య కారణంగా వారి పాలిట శాపంగా మారుతోందని, బయట తిరగాలంటే ప్రాణం అరచేతిలో పెట్టుకుని ఉండాల్సిన పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. సబ్ కలెక్టర్ చైర్మనుగా నియమింపబడినప్పటికీ ట్రాఫిక్ అడ్వయిజరి కమిటీ సమావేశం జరిగి ఏళ్లు గడుస్తున్నా అధికారులు స్పందించకపోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అనునిత్యం ఉద్యోగాలు, వ్యాపారాలు, ఇతర పనుల కోసం వేలమంది పట్టణంలో తిరుగుతున్నారని వివరించారు. నిత్యం లక్ష మందికిపైగా మదనపల్లె పట్టణంలో ద్విచక్ర, త్రిచక్ర, నాలుగు చక్రాల వాహనాల్లో తిరుగుతున్నారన్నారు. పట్టణ ప్రజలకు ట్రాఫిక్ నియంత్రణ పట్ల అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పట్టణ ప్రజలను భాగ స్వామ్యం చేయకుండా సమస్య పరిస్కారం కాదన్నారు. ట్రాఫిక్ సమస్యలు పరి ష్కారం కోసం సిపిఎం అగ్రభాగాన ఉంటూ పోరాటం చేస్తుందనన్నారు. మదనపల్లి అభివృద్ధి వేదిక నాయకులు హరిశర్మ, కృష్ణమూర్తి మాట్లాడుతూ పట్టణంలో రోడ్లు ఇరుకుగా ఉన్నాయని వెడల్పు చెయ్యాల్సిన అవసరం ఉంద న్నారు. ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలని కోరుతూ జరిగే ఉద్యమాలకు ప్రజలు తోడ్పాటు ఇవ్వాలని కోరారు.



## మిట్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ అరుణ ప్రసాద్ ఆచార్యకు డాక్టరేట్



కురబలకోట,మేజర్ న్యూస్ : మండలంలోని అంగళ్లు వద్ద గల మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఫిజిక్స్ విభా గంలో అసిస్టెంట్ ప్రొఫెసరుగా పనిచేస్తున్న అరుణ ప్రసాద్ ఆచార్యకు ఒడిశాలోని రూర్కెలాలో గల నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్.ఐ.టి) నుంచి పీహెచ్‌డీ పట్టా లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ స్టడీ ఆఫ్ లోకలిసేషన్ ట్రాన్సిషన్ ఇన్నోణ్ హెర్మిటియాన్ క్వరాసిపెరియాడిక్ సిస్టమ్స్ అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ అందించినట్లు ఆయన అన్నారు.అరుణ ప్రసాద్ ఆచార్యను కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్,విభాగాధిపతి డాక్టర్ భాస్కరన్ తదితరులు అభినందనలు తెలియజేశారు.

## విషజ్వరాల నుంచి ప్రజలను,పిల్లలను కాపాడండి

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : డెంగ్యూ,మలేరియా లాంటి విషజ్వరాల నుంచి జిల్లా ప్రజలను, పసిపిల్లల ప్రాణాలు కాపాడాలని, విషజ్వరాల నియంత్రణకు అధికారులు తగుచర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ఎస్టీయు కార్యాలయంలో ఏఐటీయూసీ నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ జిల్లాలో డెంగ్యూ,మలేరియా లాంటి విషజ్వరాల బారిన పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని,పసిపిల్లలకు రక్తకణాలు తగ్గపోయి అత్యవసరంగా తిరుపతి - బెంగళూరు పోతున్నారని,జిల్లాలో డెంగ్యూ, మలేరియా లాంటి విషజ్వరాలు పంజా విసురుతున్నాయని,హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించి జ్వారాల బారిన పడిప ప్రజలును, పసి పిల్లలను కాపాడడానికి జిల్లాలో ఆరోగ్య శాఖ, మున్సిపల్, పంచాయితీ శాఖ అధికారులు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు మెరుగుపరచడానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. విషజ్వరాల పేరుతో ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్న రోగులకు రకరకాల పరీక్షలపేరుతో వేలాది రూపాయలు ఖర్చు అవుతున్నదని జిల్లాలో ఖాళీగా ఉన్న వైద్యులు ఇతర సిబ్బంది ఖాళీల పోస్టులు భర్తీ చేయాలని,గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య కేంద్రాలలో మందుల కొరత లేకుండా వైద్య సిబ్బంది అనునిత్యం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు రెడ్డెప్ప, తిరుమల, ముబారక్, మురళి, రవి పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకై మొక్కలు నాటుదాం

### ఎమ్మెల్యే యం.షాజహాన్ బాషా పిలుపు



మదనపల్లె,మేజర్ న్యూస్ : పచ్చదనంతోనే ఆరోగ్యానికి భద్రత లభిస్తుందని, కావున ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పిలుపునిచ్చారు.ఆదివారం పట్టణంలోని రెడ్డీస్ కాలనీలో మున్సిపల్ కమిషనర్ ప్రమీల ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటి వాటిని జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలుష్యం పెరిగితే మానవ మనుగడకే ప్రమాదకరమని, స్వచ్ఛమైన ఆక్సిజన్ కావాలంటే, వాయు, శబ్ద కాలుష్యం తగ్గాలంటే అది కేవలం పచ్చదనంతోనే సాధ్యమని సూచిం చారు. పట్టణీకరణ పెరిగిపోతున్న తరుణంలో పచ్చదనం హరించుకోవడం, కాలుష్యం పెరిగడం వల్ల ప్రాణవాయువు కొరత ఏర్పడుతోందని అందుకు ఢిల్లీ పరిస్థితులే అద్దం పడుతున్నాయని సూచించారు.మొక్కలు నాటడంతోపాటు చెట్లను సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మార్పురి నాగార్జున బాబు,గంగారపు రామ్మూర్తి నాయుడు,నాగూర్ వలి,షంషీర్,బొమ్మిశెట్టి పురుషోత్తం,డ్యాన్స్ రెడ్డెప్ప,జంగాల వెంకటరమణ, బీదం గురునాథ్ యాదవ్,జెసిబి మధుసూదన్ రెడ్డి,నవీన్ చౌదరి, విద్యాసాగర్, జీవి నాయుడు, పూలకుంట్ల హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సైనికుల సంక్షేమానికి శ్రీనివాసులు నాయుడు సేవలు అమోఘం

### టిడిపి నాయకులు కట్టా దొర స్వామి నాయుడు



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : మాజీ సైనికుల సంక్షేమానికి కంచర్ల శ్రీనివాసులు నాయుడు సేవలు అమోఘమని టిడిపి నాయకులు కట్టా దొర స్వామి నాయుడు కితాబునిచ్చారు.ఆదివారం పట్టణంలోని కమ్మవీధిలో గల ఓ ఫంక్షన్ హాల్ నందు మాజీ సైనికుల సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. మరోసారి అధ్యక్షుడిగా కంచర్ల శ్రీనివాసులు నాయుడు నియ మితులు కాగా,ఉపాధ్యక్షులుగా సి.లక్ష్మీ నారాయణ, ప్రధాన కార్యదర్శిగా ఎస్.వెంకటస్వామి, కార్యదర్శిగా సుబ్బరాయుడు,కోశాధికారిగా టి.ప్రతాప్ కుమార్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమానికి హాజరైన కట్టా దొర స్వామి నాయుడు మాట్లాడుతూ మదనపల్లి నియోజకవర్గంలో మాజీ సైనికుల సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని కృషి చేస్తున్న కంచర్ల శ్రీనివాసులు నాయుడుని మరోసారి మాజీ సైనికుల సంఘానికి అధ్యక్షుడు కావడం శుభపరిణామమన్నారు.మాజీ సైనికుల న్యాయరమైన డిమాండ్ల సాధన కోసం ఆయన చేస్తున్న పోరాటం ప్రశంసనీయమన్నారు.మాజీ సైనికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించగల సమర్థుడని కొనియాడారు.అనంతరం నూతన అధ్యక్షుడు కంచర్ల శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ మాజీ సైనికుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతామన్నారు. అన్యాక్రాంతానికి గురైన మాజీ సైనికులు భూములను కాపాడుతామని స్పష్టం చేశారు.మాజీ సైనికులను ఎవరైనా ఇబ్బంది పెట్టాలని చూస్తే సహించేది లేదన్నారు.తనకు మరోసారి అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన మాజీ సైనికులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. హక్కుల సాధన కోసం మాజీ సైనికులందరూ కలిసికట్టుగా ముందుకు సాగుదామని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మాజీ సైనికులు పాల్గొన్నారు.

# కలమల్ల గ్రామంలో 29 తేదీన తెలుగు భాషా దినోత్సవ వేడుకలు: కలెక్టర్

యర్రగుంట్ల మేజర్‌న్యూస్ : ఆగస్టు 29న గిడుగు రామ్మూర్తి పంతులు జయింతిని పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించాలని, తెలుగు భాషా ప్రారంభానికి చిహ్నమైన తొలి తెలుగు శాసనం బయట పడిన జమ్మలమడుగు నియోజకవర్గం యర్రగుంట్ల మండలంలోని కలమల్ల గ్రామంలోనే నిర్వహించాలని, క్రీస్తుశకం 575 సకంలో రేనాటి చోళ రాజు ధనుంజయ వర్మ రాయించిన శాసనాలు కనుగొన్న ప్రాంతం లో తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించాలని ఆదివారం గ్రామంలో జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ పర్యటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ అధికారులు, పంచాయతీ రాజ్ శాఖ, ఎండోమెంట్, ఇంట్యాక్ గ్రామస్తులు అందరి సహకారంతో మంచి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడానికి ఏర్పాటు చేయడమైనదని, అంతేకాకుండా తెలుగు భాష ఔన్నత్యానికి చాటి చెప్పిన వారు, తెలుగు భాష సేవలు చేసిన వారు చాలామంది ఉన్నారు వారిలో జిల్లాలో సుమతి శతకం రచించిన వారైతేనేమి, కుమార సంభవం రచించిన నందిని ,వేమన అన్నమాచార్య , తరిగొండ వెంగమాంబ, వీరందరినీ గుర్తు చేసుకుంటూ, అలాగే శ్రీకృష్ణదేవరాయల గురించి తెలిపే సాంస్కృతిక నాటికను ఇంట్యాక్ వారి ఆధ్వర్యంలో ప్రదర్శిస్తారని తెలిపారు. తెలుగు భాష రచయితలు తెలుగు భాష గురించి మాట్లాడడం జరుగుతుంది అని అనంతరం, కడపలో తెలుగు భాష ఔన్నత్యానికి గురించి పెద్దలకు పిల్లలకు వ్యాసరచనలపోటీలను రెండు రకాలుగా పిల్లలు పెద్దలకు నిర్వహించామని అందులో గెలుపొందిన పిల్లలు , పెద్దలకు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇటీవల కాలంలో తెలుగు భాషలో చాలా మంది కవులు కవితలు రచించారని



అందులో అయిదుగురి రచయితలను ఎన్నుకొని వారిని సన్మానించుకోవడం జరుగుతుందన్నారు. కలమల్ల గ్రామం చుట్టూ ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రవేట్ పాఠశాలలలోని 8,9,10 వ తరగతి విద్యార్థులను ఈ కార్యక్రమానికి హాజరు అయ్యే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అనురాధ , ఎమ్మార్వో శోభన్ బాబు ఎంపీడీవో భాగ్యలక్ష్మి, కలమల్ల ఎస్సై తిమోతి, మండల విద్యాశాఖ అధికారి శివప్రసాద్, పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్, ఇంట్యాక్ అధికారులు, పంచాయతీ కార్యదర్శి సాంబశివరెడ్డి, విఆర్ఓ ఆంజనేయులు, కలమల గ్రామస్తులు ఇల్లూరు పద్మనాభ రెడ్డి పొన్న శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి హైజంపు పోటీలలో వల్లూరు కేజీబీ విద్యార్థిని




వల్లూరు మేజర్‌న్యూస్ :మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని డి హాసిని రాష్ట్రస్థాయి హైజంప్ పోటీలకు ఎంపికైనట్లు కస్తూర్బా గాంధీ ప్రిన్సిపాల్ నసీమ్ మునిషా తెలిపారు, ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఇచ్చిన వివరాల మేరకు ప్రొద్దుటూరులో జరిగిన జిల్లా స్థాయి హైజంప్ పోటీలలో వల్లూరు మండల కస్తూర్బా పాఠశాల విద్యార్థిని డి హాసిని పాల్గొని ఆదివారం విజయం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికవడం జరిగిందన్నారు, ఈనెల గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో 14,15,16 తేదీలలో జరగనున్న రాష్ట్రస్థాయి హైజంప్ పోటీలలో హాసిని పాల్గొంటారని తెలిపారు, జిల్లాస్థాయిలో ప్రతిభ చాటి రాష్ట్రస్థాయిలో ఎంపికైన హాసిని ద్వారా మా పాఠశాలకు మంచి పేరని విద్యార్థిని ని అభినందించారు, ఈ కార్యక్రమంలో పిఈటి రూతు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు..

# ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే పోరాడుతాం

## – అబద్ధపు హామీలు నమ్మి.. కూటమికి ఓటు – వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎస్వీ సతీష్ రెడ్డి





వేంపల్లె, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ప్రజల తరపున పోరాటం చేస్తామని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగారెడ్డి సతీష్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఆదివారం స్థానిక ఆయన నివాస గృహంలో విలేకరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా నియమించినందుకు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్వగృహం వద్దకు చేరుకుని ఆయనకు శాలువా, పూలమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోలేదని, కేవలం చంద్రబాబు నాయుడు ఇచ్చిన అబద్ధపు హామీలు నమ్మి ప్రజలు కూటమి పార్టీలకు ఓటు వేసి గెలిపించారన్నారు. పులివెందుల నియోజకవర్గం అభివృద్ధికి తాము ఎప్పుడు ముందుండి సహకరిస్తామన్నారు. ప్రజలు అధికారం ఇచ్చింది సేవ చేయడానికి మాత్రమేనని, ధనార్జన, అక్రమార్జన లక్ష్యంగా దోచుకోవడానికి కాదన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చుతామా! లేదా అని సిఎం చంద్రబాబు అసెంబ్లీ సాక్షిగా చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పులివెందుల నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారన్నారు. పులివెందులలో మెడికల్ కాలేజీ, వేంపల్లెలో ఉర్దూ కళాశాల, పట్టణ సుందరీకరణ, పార్కు, ఫైర్ స్టేషన్, జడ్పీ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలు తదితర అభివృద్ధి పనులు చేశారన్నారు. అలాగే అండర్ డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల విస్తరణ, బస్టాండు, 100 పడకల ఆసుపత్రి, డిగ్రీ కళాశాల, గండిక్షేత్ర ఆలయ పునర్నిర్మాణం పనులు, గిడ్డంగివారిపల్లిలో మినీ రిజర్వాయర్, చక్రాయపేటలోని కాలేటి వాగు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు తదితర అభివృద్ధి పనులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని త్వరితగతిన పూర్తిచేయాలని కోరారు. అభివృద్ధి అంటే ఇసుక అమ్ముకోవడం, ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం కాదన్నారు. ఇప్పటికైనా ఇలాంటి సంప్రదాయాలకు స్వస్తి పలికి, పులివెందుల నియోజకవర్గం అభివృద్ధికి పాటు పడదామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి ఎమ్.రవికుమార్ రెడ్డి, మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, ఎంపిపి ఎన్.లక్ష్మిగాయిత్రి, తదితర వైఎస్ఆర్‌సిపి నాయకులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న హొంగార్డ్

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలింపు




పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హొంగార్డ్ విజయ్ రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్నారు వివరాల్లోకి వెళ్తే పులివెందుల పట్టణంలోని కదిరి రోడ్డులో ఒక వ్యక్తి ఫుల్ గా మద్యం సేవించి తన ద్విచక్ర వాహనంలో అతివేగంతో వచ్చి విద్యుత్ స్తంభాన్ని ఢీకొని దాదాపు పది మీటర్ల దూరంలో క్రింద పడడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి అటుగా వెళుతున్న హొంగార్డ్ విజయ్ ఈ విషయాన్ని గమనించి 108 వాహనానికి సమాచారం అందించారు 108 వాహనం ఎంతసేపటికి రాకపోవడంతో విజయ్ ఆటోను పిలిచి స్థానికుల సాయంతో తీవ్రంగా గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించారు చికిత్స అనంతరం గాయపడిన వ్యక్తికి ఎటువంటి ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు సకాలంలో స్పందించి మానవత్వం చాటుకున్న విజయ్ ను ఫ్రెండ్లీ పోలీసు కు నిజమైన నిర్వచనం విజయ్ అని పలువురు కొనియాడారు.

# శ్రీ విద్యాధరి పాఠశాలలో ఘనంగా ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు




పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ : పులివెందుల పట్టణం లోని శ్రీ విద్యాధరి పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి పండుగ ముందస్తు వేడుకలను ఆదివారం ఆగస్టు 25వ తేదీన చాలా ఘనంగా నిర్వహించారు. నర్సరీ నుండి 10వ తరగతి వరకు అనేకమంది చిన్నారులు రాధా కృష్ణుల వేషంలో అందంగా ఆకర్షణీయంగా ముస్తాబై వచ్చి ప్రతిఒక్కరిని ఎంతగానో ఆకర్షించారు. ఈ సందర్భంగా చిన్ని కృష్ణుని పాద ముద్రలు వేయడం, ఉట్టికొట్టడం, మరియు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా పండుగకు సంబంధించిన అనేక పాటలకు చిన్నారుల నృత్యాలు అందరినీ ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో, పాఠశాల కరెస్పాండెంట్ పి. నాగరాజు, సీఈఓ భానుప్రకాశ్, ప్రిన్సిపాల్ జాకీర్ హుస్సేన్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులు అందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమ అనంతరం అందరికీ ప్రసాదాలు కూడా వితరణ కావించారు.

# ప్రారంభమైన శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ స్థానిక శివాలయం సమీపంలో ఉన్న శ్రీకృష్ణాల యంలో ఆలయ కమిటీ చైర్మన్ చల్లా రాజగో పాల్ యాదవ్, పాలకమండలి సభ్యులు ఆధ్వర్యంలో ఆదివారం నుండి శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ సంద ర్భంగా తొలి రోజు ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ, 8 గంటలకు గణపతి, విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, పంచగవ్య ప్రాశన, రుత్విక్ వరునం, రక్షాబంధనం, దీక్షా స్వీకరణ, గరుడ కేతన, పతాకవిష్కరణ, గోపూజ, మంటప ఆరాధన ప్రధాన కలశ స్థాపన, వేణుగోపా లస్వామికి పూజలు, అర్చనలు, మంగళ హారతి, మంత్ర పుష్పం తీర్థ ప్రసాద వితరణ, సాయంత్రం ప్రదోషకాల పూజ, అంకురార్పణ, అగ్ని ప్రతిష్ఠాపన తదితర కార్యక్రమాలు నిర్వహించారు.

# మహిళా సాధికారతకు సీఎం చంద్రబాబు పెద్దపీట

## - ఎమ్మెల్యే షాజహాన్ బాషా వెల్లడి




నిమ్మనపల్లె,మేజర్ న్యూస్ : మహిళా సాధికారతకు సీఎం చంద్రబాబు నాయుడు పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రమైన నిమ్మనపల్లిలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మహిళా సంఘాల సభ్యులకు రూ.3 కోట్ల చెక్కును అందజేశారు.ఎమ్మెల్యేతో పాటు టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె వెంకటేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వాలంబన కోసం కేంద్ర ప్రభుత్వం లక్పతి దీదీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఇందులో భాగంగా చిన్నపరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం ఆర్.జె.వెంకటేష్ మహిళలను మహారాణులను చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళలు అన్నిరంగాల్లో రాణించేందుకు అనువుగా పథకాలను ప్రవేశపెడుతున్నారన్నారు.మహిళలను స్వయం ఉపాధి వైపు నడిపించడమే లక్పతి దీదీ పథకం యొక్క ఉద్దేశ్యమని ఆయన వెల్లడించారు.ఈ పథకాన్ని మహిళలు అందరూ సద్వినియోగం చేసుకొని సమాజంలో ముందంజ వేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు రమణ,మాజీ మండలాధ్యక్షుడు రెడ్డెప్ప రెడ్డి టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి మహిళ లక్షాధికారి కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

## డిఆర్ఓ సత్యనారాయణ రావు



రాయచోటి, మేజర్ న్యూస్ : స్వయం సహాయక సంఘం లోని ప్రతి మహిళ లక్షాధికారి కావాలన్నది ప్రభుత్వ లక్ష్యమని డిఆర్ఓ సత్యారాయణ రావు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆదివారం రాయచోటి కలెక్టరేట్ నందలి సభాభవన్‌లో డిఆర్డిఏ ఆధ్వర్యంలో జరిగిన "ప్రధాన మంత్రి లక్పతి దీది ఫెలిషిటేషన్" ముఖాముఖీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిఆర్ఓ సత్యనారా యణరావు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి ఎంతగానో తోడ్పాటు అందిస్తున్నదన్నారు. ఇందులో భాగంగా స్వయం సహాయక సంఘాలలోని మహిళలకు బ్యాంకు రుణాలను, రివాల్వింగ్ ఫండ్ సిఐఎఫ్ నిధులను అందించడం జరుగుతోందన్నారు. ప్రతి మహిళ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమా లను ఉపయోగించుకొని లక్షాధికారిగా తయారు అవ్వాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేసారు. అనంతరం జిల్లా నలుమూలల నుండి కార్యక్రమానికి విచ్చేసిన మహిళలకు జిల్లా వ్యాప్తంగా 762 సంఘాలకు 94.58 కోట్ల రూపాయల బ్యాంకు రుణాలు రివాల్వింగ్ ఫండ్ మెగా చెక్కును అందించారు. వీరబల్లి చిట్వేల్ మండలాలకు రూ. 20 లక్షల సిఐఎఫ్ నిధుల ను కూడా అందించారు. ఈ సందర్భంగా ఆర్థికంగా మహిళ‌లు అభివృద్ధి చెందేందుకు మహిళా సాధికారత సాధించేందుకు ఎంతగానో తోడ్పాటు అందిస్తున్న ప్రభుత్వానికి మహిళలు తమ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి బి.సత్యనారాయణ, వారి సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మందపల్లి రైతుల సమస్యలపై జిల్లా సర్వోన్నత అధికారికి వినతి

## చమ్మర్తి జగన్మోహన్ రాజు



సిద్ధవటం మేజర్ న్యూస్ మండలంలోని పెద్దపల్లి గ్రామపంచాయతీ, మందపల్లి రెవెన్యూ రైతుల సమస్యలపై శనివారం రాత్రిఅన్నమయ్య జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు జిల్లా సర్వోన్నత అధికారి లోతేటి శివశంకర్‌ను తన కార్యాలయంలో కలసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ అధ్యక్షులు జగన్మోహన్ రాజు మాట్లాడుతూ మందపల్లిలో ఉన్న రైతుల భూములు ఇటీవల ఉద్దిమడుగు ప్రాజెక్టుకు అవసర నిమిత్తమై రైతుల భూములు తీసుకోవడం జరిగింది అయితే కొంతమంది రైతాంగానికి ప్రభుత్వం నుండి రైతుల భూములకు నష్టపరిహారం అందించారు మరి కొంతమంది రైతులకు ప్రభుత్వం నుండి ఎటువంటి నష్టపరిహారం రాకపోయినా వారి పట్టా భూములను ఆన్లైన్ నుండి తొలగించడం జరిగిందని గతంలో పలుమార్లు సిద్ధవటం రెవెన్యూ అధికారుల దృష్టికి ఆ ప్రాంత రైతులు సమస్య తీసుకెళ్ళినా కూడా పరిష్కారం కాలేదని ఆ ప్రాంత స్థానిక నాయకులు నా దృష్టికి తీసుకురావడంతో జిల్లా ఉన్నతాధికారిని కలిసి రైతుల సమస్యల పరిష్కరించాలని తెలియజేశామని అన్నారు సర్వే నెంబర్94 నుండి146/2 వరకు దాదాపు 500 ఎకరాలు రైతులకు సంబంధించి వారికి ఎటువంటి న్యాయం జరగలేదని తక్షణమే సమస్య పరిష్కరించాలని అన్నారు రైతులకు సంబంధించి బ్యాంకు, క్రాప్ లోన్స్, గోల్డ్ లోన్స్ తీసుకోవాలా పెట్టుకోవాలన్నా కూడా ఆన్లైన్లో మీ భూములు లేవంటూ బ్యాంకు అధికారులు చెప్పడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఆయన అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి కాడే శ్రీనివాసులు నాయుడు మాజీ జడ్పీటీసీ సభ్యుడు చలమయ్య యాదవ్ మాజీ కల్లుగీత కార్పొరేషన్ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య గ్రామ సర్పంచ్ ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు ఉపసర్పంచ్ ప్రతినిధి నరసింహారెడ్డి గాలి సుబ్బయ్య,మోదుగుల నరసింహులు పాల్గొన్నారు

# మాదిగల ఆత్మీయ సదస్సులో పాల్గొన్న మంత్రి





రాయచోటి, మేజర్ న్యూస్ : రాయచోటి పట్టణం బస్టాండ్ సమీపంలోని ఎన్జీవో హోమ్‌లో ఆదివారం జరిగిన మాదిగల ఆత్మీయ సదస్సు కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మాదిగల రిజర్వేషన్లకు ఎలాంటి భంగం కలవకుండా ఎమ్మార్పీఎస్ కు కేటాయించిన ఉద్యోగాలు మీకే దక్కేటట్లు చర్యలు చేపడతామన్నారు. మాదిగల అభ్యున్నతికి వారి సమస్యల పరిష్కారానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కట్టుబడి ఉన్నాయన్నారు. మాదిగల రిజర్వేషన్లకు ఎలాంటి భంగం కలవకుండా ఎమ్మార్పీఎస్‌కు కేటాయించిన ఉద్యోగాలు మాదిగలకు దక్కేటట్లు చర్యలు చేపడతామన్నారు. త్వరలో ఏర్పా టు కాబోయే కాలనీలకు భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేరు పెట్టేందుకు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. రాయచోటి పట్ట ణంలో భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పా టుకు తన వంతు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం ఉద్యోగ సంఘాల నేతలు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి శాలవాకప్పి సన్మా నించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నేతలు పాల్గొన్నారు.

# ఆపిల్ ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ప్రారంభించిన మంత్రి



రాయచోటి, మేజర్ న్యూస్ : రాయచోటి పట్టణంలోని కలెక్టర్ కార్యాలయ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన యాపిల్ ఫ్యామిలీ రెస్టారెంట్ ను ఆదివారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఆపిల్ ఫ్యామిలీ రెస్టారెంట్ నందు నాణ్యతతో కూడిన మంచి రుచికరమైన వంటలు చేయాలన్నారు. ఆపిల్ ఫ్యామిలీ రెస్టారెంట్ దినదినాభివృద్ధి చెంది పట్టణంలో మంచి గుర్తింపు పొందాలన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఆపిల్ ఫ్యామిలీ రెస్టారెంట్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.

# జ్యోతి గ్రామంలో విందు కార్యక్రమంలో నాయకులు



సిద్ధవటం మేజర్ న్యూస్ సిద్ధవటం మండలం జ్యోతి గ్రామంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి ఏర్పాటుచేసిన ప్రత్యేక విందు కార్యక్రమంలో కూటమినేతలు సందడి చేశారు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు వచ్చిన నాయకులకు స్వాగతం పలికి సాలవాలతో సత్కరించి బాణాసంచాలు కాల్చుతూ స్వాగతం పలికారు అనంతరం ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్ రాయుడు అన్నమయ్య జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు రాజంపేట నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు అతికారి కృష్ణ తెలుగు దేశం పార్టీ అధికార ప్రతినిధి మేడ విజయ శేఖర్ రెడ్డి సిద్ధవటం ఒంటిమిట్ట కూటమి నేతలు కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# గంజాయి, ఎర్రచందనం రవాణాపై సమాచారమీవ్వండి

## రాజంపేట డిఎస్పి సుధాకర్



రాజంపేట, మేజర్ న్యూస్: గంజాయి, ఎర్రచం దనం అక్రమ రవాణా గురించి ఎవరికి సమాచారం తెలిసిన తమకు తెలపాలని రాజంపేట డిఎస్పి ఎన్. సుధాకర్ కోరారు. ఆదివారం తన కార్యాలయంలో మాటాడుతూ.. కాలేజీ విద్యార్థినులను ఎవరైనా వేధి స్తుంటే తమకు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వాలని కోరారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామన్నారు. కోడూరు, రాజంపేట పట్టణాల్లో ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తామన్నారు.

# కడప స్టీల్ ప్లాంట్‌ను స్థాపించి తీరాలి

## సీమను విస్మరిస్తే ప్రజా ఉద్యమాలు తప్పవు

## ఉక్కు సాధన ఐక్య వేదిక నేతలు



కడప సిటి మేజర్‌న్యూస్ : అమరావతి రాజధాని పేరుతో ముఖ్య మంత్రి చంద్రబాబు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ ప్రజలకు మాయ మాటలు చెబుతు న్నారని కడప ఉక్కును నిర్మించి తీరాలని రాయలసీమ ను విస్మరిస్తే ప్రజా ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని ఉక్కు సాధన ఐక్య వేదిక నాయకులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు ఆదివారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఉక్కు సాధన కమిటీ అధ్యక్షుడు బి నారాయణ రెడ్డి సభా అద్యక్షులుగా వ్యవహరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీమ ప్రాంతం అన్ని రంగాల్లో వెనుక బడి ఉందని, తక్కువ వర్షాభావం వల్ల పంటలు ఎండిపోయి కరువు కాటకాలతో సీమ ప్రాంత ప్రజలు సాగు నీరు, త్రాగు నీరు లేక అవస్థలు పడడం సహజంగా మారిందని ఆవేదన వ్యక్తంచేశారు అదేవిధంగా ఉత్తరాంధ్రలో వర్షాభావం ఎక్కువగా ఉన్నప్పటికీ ఆ ప్రాంత ప్రజలు కరువుతో ఇబ్బంది పడుతున్నారని చెప్పారు ప్రభు త్వాల నిర్లక్ష్యం వల్ల క్రిష్ణా, గోదావరి నదుల ద్వారా ప్రవహించే నీరు 1000 టీఎంసీలు వృధాగా సముద్రం లో కలిసి పోతున్నాయని చెప్పారు 14 సంవత్సరాలు ముఖ్య మంత్రి గా పని చేసిన చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధిని తుంగలో తొక్కి, రైతులు , వ్యవసాయ రంగం పై చంద్రబాబు కు సరైన అవగాహన లేకపోవడం వల్ల ప్రాజెక్టుల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించారని మండిపడ్డారు. అంతే కాకుండా కడప జిల్లా పై ఇప్పటికీ చంద్రబాబు కక్షపూరిత ధోరణి అవలంభి స్తున్నారని ధ్వజమెత్తారు 1983 ఎన్టీఆర్ హయాంలో ప్రారంభమైన తెలుగు గంగ ప్రాజెక్టు ఇప్పటికీ పూర్తి కాక పోవడం విచారకరమన్నారు అనంతరం సి ఆర్ వి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన హామీలు సాధించడం కోసం రాజకీయాలకు అతీతంగా అందరూ ఏకం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.సీమ హక్కుల కోసం పోరాడితే తప్ప, ఏదీ సాదించు కోలేమని సూచించారు లోక్ సత్తా జిల్లా మాజీ అధ్యక్షులు వేణుగోపాల్ మాట్లాడుతూ అధికారంలోకి ఏ పార్టీ వచ్చినా రాయలసీమ అభివృద్ధి శూన్యమన్నారు చట్ట బద్ధంగా సీమ రావలసిన నిధులు,విధులను సక్రమంగా అమలు చేయడం లేదని విమర్శిం చారు ప్రజా ఉద్యమాలు తీవ్రంగా ఉంటేనే హక్కులు సాధ్యమని చెప్పారు నేటి నల్ల పాలకుల కంటే నాటి బ్రిటిష్ పాలకులే నయమ న్నారు బిఎస్‌పి నాయకులు సగిలి గుర్రప్ప సిపిఐ ఎంఎల్ లిబరేషన్ నాయకులు డబ్ల్యూ రాములు మాట్లాడుతూ సీమ అభివృద్ధి కోసం వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉండగా ఒక సారి శంకు స్థాపన చేశారని, 2014 లో చంద్రబాబు వచ్చాక మరోసారి శంకుస్థాపన చేశారని 2019 వైఎస్ జగన్ మోహన్ అధికారంలోకి వచ్చాక మళ్లీ శంకుస్థాపన చేశారని అయినప్పటికీ అది పూర్తి కాక పోవడం శోచనీయమన్నారు. దేశం, రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని ఇందులో భాగంగా వైఎస్సార్ ముఖ్యమం త్రిగా ఉక్కు పరిశ్రమ శంకుస్థాపన జరిగింద న్నారు విభజన చట్టాలు అమలులో భాగంగా రాష్ట్రానికి ప్రత్యేక హొదా, ఉక్కు పరిశ్రమ స్థాపన, నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే విధంగా రాహుల్ గాంధీ గతంలోనే హామీ ఇచ్చారని తెలిపారు బుద్ధిష్ట్ సొసైటీ సభ్యులు స్టాలిన్ ప్రసాద్,పి ఎస్ యు రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు లు మాట్లాడుతూ సీమ అభివృద్ధి కోసం, హక్కుల సాధన కోసం యువత విద్యార్థుల భాగస్వా మ్యంతో పెద్ద ఎత్తున పోరాటం చేసి పాలకుల మెడలు వంచాలని చెప్పారు ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కదిరి ప్రసాద్ గౌడ్, టిడిపి నాయకులు నక్కల శివరాం, సిపిఎం పాపిరెడ్డి, అలంఖాన్ పల్లె రాజా, ఫణి రాజు శ్రీ కృష్ణ దేవరాయలు, కృష్ణారెడ్డి, అంజి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన




వల్లూరు మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని వల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆక్యుపంక్చర్ వైద్య శిబిరం ఏర్పాటు చేసి గ్రామంలోని ప్రజలకు ఉచితంగా వైద్యం అందించారు, జిబి మరియు వెల్నెస్ అధినేత డాక్టర్ గిరీశం దేవాపురం ఒక ప్రకటనలో తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచితంగా ఏర్పాటుచేసిన ఆక్యు ఫంక్షర్ వైద్య శిబిరానికి గ్రామం లోని ప్రజలు తరలివచ్చి వారికున్న ప్రాబ్లమ్ తెలపడంతో వారికి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగిందన్నారు, వైద్య శిబిరంలో ఎక్కువగా నడుము నొప్పి, మెడ నొప్పి , మైగ్రైన్సయాటికా, మోకాళ్ళ నొప్పి, నరాల బలహీన పలు రకాల ఆరోగ్య సమస్యలు కలవారు హాజరయ్యి చూపించుకోవడం జరిగిందన్నారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సివి సురేంద్ర, అబ్దుల్లా వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు

కడప క్రైమ్, మేజర్‌న్యూస్ :సోమవారం కృష్ణాష్టమి పండుగ సంధర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జరగబోయే " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమము"ను రద్దు చేసినట్లు జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున అర్జీదారులు సుదూర ప్రాంతాల నుండి వ్యయ , ప్రయాసలతో జిల్లా ఎస్పీ గారి "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక " కార్యక్రమానికి రావొద్దని తెలిపారు. జిల్లా ప్రజలు ( ఫిర్యాదుదారులు) ఈ విషయాన్ని గమనించగలరని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## రేషన్ బియ్యాన్ని అక్రమంగా అమ్ముకుంటున్న మాజీ కౌన్సిలర్‌జంబాపురం రామాంజనేయ రెడ్డి



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ స్థానిక మునిసిపల్ పరిధిలో 3వ వార్డుకు చెందిన మాజీ కౌన్సిలర్ జంబాపురం రామాంజనేయ రెడ్డి రేషన్ బియ్యాన్ని అక్రమంగా అమ్ము కుంటున్నారని 3వ వార్డు రేషన్ షాప్ మాజీ డీలర్ మహబూబ్ బాష పేర్కొన్నారు ఆది వారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ జంబాపురం రామాంజనేయ రెడ్డి ఇంటి ప్రక్కన వున్న రామక్రిష్ణ నివాసంలో 33 బస్తాల బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేశారని జాయింట్ కలెక్టర్, తహసీల్దార్‌కు ఫిర్యాదు చేస్తే రెవెన్యూ అధికారులు తనిఖీ కోసం వచ్చిన సమయంలో జంబాపురం రామాంజనేయ రెడ్డి సతీమణి బి య్యం వున్న ఇంటికి తాళాలు వేయాల్సిన అవసరం ఎందకు వచ్చిందన్నారు. ఆయన వార్డులో రేషన్ షాప్ కు 350 కార్డులు వుండగా 2,4 వార్డులకు చెందిన 368 కార్డులు అదనంగా చేర్చుకున్నారని, కార్డులన్నింటికీ బియ్యాన్ని పంపిణీ చేయకుండా అక్రమంగా అమ్ముకుంటున్నారని విమర్శించారు. వార్డు లో రేషన్ కార్డులు, ఫింఛన్లు, బ్యాంకు రుణాల మంజూరు కు కూడా నగదు తీసుకుంటున్నారని ఆరోపించారు. ఇటువంటి అవినీతి పరున్ని ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి దూరం పెట్టాలని, లేని పక్షంలో ఆయనకు కూడా చెడ్డ పేరు వచ్చే ప్రమాదం వుందని తెలిపారు.

## మహిళల ఆర్థిక అభివృద్దే ప్రధానమంత్రి ధ్యేయం



బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్: దేశంలో ఉన్న మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం లక్ పథ్ దిది అనే పోగ్రామ్ పెట్టి,మన ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆదివారం రోజు దేశంలో ఉన్న మహిళలకు సోసెల్ మీడియా ద్వారా సందేశాన్ని పంపారని ఏ పి ఎమ్ ప్రకాష్ రావు అన్నారు, స్థానిక బ్రహ్మంగారిమఠం లోని స్వయం సహాయక సంఘాల ఆఫీస్ నందు మండలంలోని డ్వాక్ర గ్రూప్ లకు సమావేశాన్ని ఏర్పాటు చేసి,ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన లక్ పథ్ దిది పోగ్రామ్ గురించి వివరించారు, అంతే కాకుండా ప్రధానమంత్రి మాట్లాడిన వీడియోను అం దరికి వినిపిస్తూ తెలుగులోకి అనువదించి అందరికి అర్థమయ్యేలా చేసాడు. అనంతరం డ్వాక్ర గ్రూప్ మహిళలకు సర్టిఫికెట్లు అందించారు, ఈ సమా వేశంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్ నారాయణరావు,సుబ్బారాయుడు, బాలయ్య, వి ఓ ఏ లు, గ్రూప్ లీడర్లు పాల్గొన్నారు.

## వామపక్ష, ప్రగతిశీల శక్తులు ఐక్యంగా పురోగమించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్.



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: వామపక్ష, ప్రగతిశీల శక్తులు ఐక్యం గా పురో గమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ పిలుపుని చ్చారు. ఆదివారం స్థానిక స్త్రీ శక్తి భవన్‌లో సిపిఎం పొద్దుటూరు పట్టణ కమిటీ కార్యదర్శి కే.సత్యనారాయణ ఆధ్వర్యంలో శాస్త్రీయ రాజకీయ శిక్షణ తరగతులు రెండవ రోజు సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ.రామ్మోహన్, సిపిఎం పొద్దు టూరు పట్టణ కమిటీ సభ్యులు ముంతాజ్ బేగం, సర్వేశ్వరి, రాఘవ, విజయ్ కుమార్, బాలసుబ్బయ్య, రమేష్, డాక్టర్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

### ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి



కమలాపురం మేజర్‌న్యూస్ : స్థానిక రైల్వే గేటు సమీపంలో వెలసిన శ్రీ రాధాకృష్ణ ఆలయంలో సోమవారం జరగనున్న కృష్ణాష్టమి వేడుకలకు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్త నరసింహారెడ్డి ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి కుటుంబ సభ్యుల సహకారంతో ఏర్పాట్లు పూర్తి చేశారు సోమవారం ఉదయం వివిధ రకాల పూజలు హోమాలు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం బండలాగుడు పోటీలు ముగ్గుల పోటీలో తదితర కార్యక్రమాలకు నిర్వహించనున్నారు అందుకోసం స్థలాల పరిశీలన అందుకు అవసరమైన సదుపాయాలను సమకూర్చేందుకు ఏర్పాటు చేశారు శ్రీ రాధాకృష్ణ ఆలయాన్ని రంగురంగు విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు భక్తులకు ఎలాంటి అసౌక ర్యాలు కలగకుండా పుత్త కుటుంబ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు శ్రీ కృష్ణా ష్టమి సంబంధించిన పనులను ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి పరిశీలించారు అక్కడున్న వారితో భక్తులకు ఎలాంటి అసౌకర్య కలకుండా అన్ని ఏర్పాటు చేయాలన్నారు భక్తులు స్వామివారిని దర్శి దర్శించేందుకు వస్తుంటారని వారికి ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు అదేవిధంగా బండలాగుడు పోటీలు జరుగు ప్రదేశాన్ని పరిశీలించి అన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ రాధాకృష్ణుల కృపకు పాత్రుడు కావాలని ఆయన తెలిపారు.

## ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డిని కలిసిన సీఐ జీవన్ గంగానాథ్ బాబు



పులివెందుల మేజర్ న్యూస్ : పులివెందుల పోలీస్ స్టేషన్ లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన అర్బన్ సీఐ జీవన్ గంగానాథ్ బాబు ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి ని ఆదివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీకి పూల మొక్కను అందజేసి శుభాకాం క్షలు తెలియజేస్తూ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సిఐ కి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాంగోపాల్ రెడ్డి సిఐ తో పలు విషయాలు ముచ్చటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించే విధంగా ఉండాలని పలు సూచనలు సలహాలు అందించారు.

# చంద్రబాబుతోనే మహిళలకు ఆర్థిక స్వాలంబన

## నాగిరెడ్డిపల్లి సర్పంచ్ జంబు సూర్యనారాయణ



నందలూరు, మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు తోనే మహిళల ఆర్థిక స్వాలంబన సాధించడం జరుగుతుందని నందలూరు మండలం సర్పంచుల సంఘం అధ్యక్షులు నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచా యతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ అన్నారు. ఆదివారం నందలూరులోని వెలుగు కార్యాలయం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టి లక్‌పతి దీదీ అహరిస్తాము. ఈ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ జంబు సూర్యనారాయణ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సంకల్పంతో చాలా ఏళ్ల క్రితం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డ్వాక్రా మహిళా సంఘాలకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. నేడు ఆ మహిళా సంఘాలన్నీ లక్షలాది రూపాయలు రుణాలు తీసుకుంటూ ఆర్థికంగా వివిధ రూపాల్లో అభివృద్ధి చెందుతున్నారన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లక్‌పతి దీదీ ద్వారా మహిళలకు మరింత మేలు జరుగు తున్నారు. ఈ సంద ర్భంగా ఆర్థికంగా మండలంలో రుణాలు తీసుకొని అదే తరహాలో బ్యాంకు లకు రుణం చెల్లిస్తున్న మహిళా సంఘాలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం 14 మహిళా సంఘాలకు కోటి ఆరు లక్షల చెక్కును అందజేశారు ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఓ వసుంధర జిల్లా వక్ఫ్ బోర్డు కార్యదర్శి సయ్యద్ అమీర్ మహిళాలు పాల్గొన్నారు.

# కేశఖండన కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రామాపురం మేజర్ న్యూస్: మండలంలోని హసనాపురం గ్రామం గొల్లపల్లిలో పప్పిరెడ్డి వారి పిలుపుమేరకు చిన్నారి ఇషితారెడ్డి కేశఖండన కార్యక్రమానికి రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హాజరై చిన్నారి ఇషిత రెడ్డిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా హసనాపురం గ్రామస్తులు మంత్రివర్యులకు స్వాగతం పలికి ఆహ్వానించారు. మంత్రి వర్యుల రాకతో హ సనాపురం గ్రామం ప్రజా సందడి వాతావరణం ఏర్పడింది. మంత్రివర్యులను కలిసేందుకు గ్రామస్తుల పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ప్రత్యేక విందులో పాల్గొన్న బత్యాల



సిద్ధవటం, మేజర్ న్యూస్ ఆది వారం నాడు రాజంపేట నియోజక వర్గం సిద్ధవటం మండలం జ్యోతి గ్రామనివాసి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు "శనివారపు మోహన్ రెడ్డి" ఏర్పాటు చేసిన ప్రత్యేక విందులో పాల్గొని వారి ఆతిథ్యాన్ని స్వీకరించి వారిని వారి కుటుంబసభ్యులను శాలువాతో సత్కరించి మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గం ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు ఆశీర్వదించారు. కార్యక్రమానికి విచ్చేసిన ఆయనకు మోహన్ రెడ్డి గ్రామస్తులు శాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించి బాన సంచా పేలుస్తూ ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున టిడిపి జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాము కాటుతో మహిళా రైతు మృతి

## - జమ్ముకుంటపల్లిలో అలముకున్న విషాధఛాయలు



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : పొలం పనులు చేస్తున్న మహిళా రైతును పాము కాటేయడంతో మృత్యువాత పడ్డ విషాదకర ఘటన మదనపల్లె మండలంలో జరిగింది. మృతురాలి కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలు. మదనపల్లి మండలం, చీకిలబైలుపంచాయతీ,జమ్ముకుంటపల్లెకుచెందిన బాపన పల్లి రాజశేఖర్, కవిత (33) దంపతులు రైతులు.రోజు మాదిరి గానే ఆదివారం కూడా ఊరికి సమీపాన ఉన్న తమ వ్యవసాయ పొలానికి కవిత వెళ్ళింది. పొలం పనులు చేస్తున్న కవిత కాలుపై చెట్ల పొదల్లో దాగిఉన్న పాము కాటేసింది. వెంటనే కుటుంబీకులు బాధితురాలని మదనపల్లి సర్వజన బోధనాస్పత్రికి తరలించారు. పరీక్షించిన ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు ఆమె మార్గ మధ్యంలోనే మృతి చెందినట్లు తెలిపారు. కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. మృతురాలికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కవిత మృతితో జమ్ముకుంటపల్లిలో విషాదఛాయలు అలముకున్నాయి.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

## ఏఓ ఆనంద్ కుమార్




తంబళ్లపల్లి, మేజర్ న్యూస్ డ్వాక్రా మహిళా సభ్యులు రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి బాటలోనడవాలని ఏఓ ఆనంద్ కుమార్ సూచించారు, ఆదివారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం లో లఖ్ పత్ దీదీస్ పథకం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈసందర్భంగా ఏఓ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలు ఆర్థికంగా స్వాలంభనకు లఖ్ పత్ దీదీస్ కార్యాక్రమాన్ని ప్రారంభిచారు అని అన్నారు, ఈపథకం ద్వారా మహిళలకు నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి ఉపాధి కల్పించడానికి అమలుచేస్తూందని అన్నారు. కార్యక్రమంలో సీసీ లు, సంఘమిత్రలు, మండల సమైక్య అధ్యక్షురాలు రామలక్ష్మి, టీడీపీ మాజీ మండల అధ్యక్షుడు ఉత్తమ్ రెడ్డి, సిద్దమ్మ, తెలుగు యువత నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నరసింహులు మాజీ జెడ్పిటిసి రామచంద్ర, గుండ్లపల్లి యూనిట్ ఇంచార్జి కాల నారాయణ, సుబ్బయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు,

# ప్రతి మహిళ ఆర్థిక శక్తిగా ఎదగడమే ప్రభుత్వ లక్ష్యం



లక్కిరెడ్డిపల్లి,మేజర్ న్యూస్ లక్కిరెడ్డిపల్లి స్వయం సహాయక సంఘాల్లోని ప్రతి మహిళ ఆర్థిక శక్తిగా ఎదగ డమే ప్రభుత్వ లక్ష్యమని ఇన్చార్జ్ ఎంపీడీవో గురు ప్రసా ద్ పేర్కొన్నారు. ఆ జీవి క లఖపతి దిది దేశవ్యా ప్తం గా వర్చువల్ విధానంలో దేశ ప్రధాని ప్రారంభించిన సందర్భంగా ఆదివారం మండల సమాఖ్య కార్యాల యంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు సంతోష కుమారి మరియు ఇన్చార్జ్ ఎంపీడీవో గురు ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అని రంగాలలో అభివృద్ధి చెందాలని ప్రభుత్వం అందించి అభివృద్ధి కార్యక్రమాలు స్వయం సహాయక రుణాలు సద్వినియోగం చేసుకుని అభివృద్ధిలోకి రావాలని గ్రూపు సభ్యులు తీసుకున్న రుణాలు సద్వినియోగం చేసుకుని సకాలంలో చెల్లించాలని సూచించారు ఏపీఎం నిరంజన్ ప్రతి మహిళ ఆర్థిక అభి వృద్ధి కార్యక్రమాలు, టైలరింగ్, పాడి చేతివృత్తులు ఉత్పత్తుల తయారీ చేసు కుంటూ కుటుంబ ఆదాయం 10,000 వచ్చే విధంగా ప్రణాళికలు చేసుకోవాలని సూచించారు డిఆర్పి రాజశేఖర్ మాట్లాడుతూ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ పెట్టదల్చుకున్న వారికి ప్రభుత్వం 35 శాతం సబ్సిడీతో రుణాలు ప్రభుత్వం అందిస్తున్నదని రాజశేఖర్ తెలిపారు అనంతరం అజవిక సిఆర్పిలకు లఖపతి దిదిలకు సర్టిఫికెట్లు, బ్యాంకు లింకేజ్ 2.16 కోట్ల మెగా చెక్కును అంద జేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అహల్య సీసీలు అకౌంటెంట్ని యానిమేటర్ పాల్గొన్నారు

# అర్జీదారులకు నీటి ఇక్కట్లు




చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చిట్వేలి లో అన్ని రకాల ప్రభుత్వ కార్యాలయాలు ఒకే దగ్గర ఉండడం ప్రజలకు చాలా సౌకర్యార్థంగా ఉంది ప్రభుత్వ అధికారులు తమ తమ కార్యాలయాలలో మినరల్ వాటర్‌ను ఏర్పాటు చేసుకోవడం తెలిసిన విషయమే కానీ ప్రజల పట్ల అటు మండల అధికారులకు గానీ మండల స్థాయిలో ఉన్న రాజకీయ నాయకులకు గానీ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు గాని ఎలాంటి శ్రద్ధ చూపడం లేదనే విమర్శలున్నాయి. ఒడలంలో ఇంతకు ముందు తాసిల్దారిగా పని చేసిన బాబు రాజేంద్రప్రసాద్ చేసిన ప్రయత్నం నేడు నిరుపయోగంగా ఉండడం చూసిన వారందరూ కూడా ఉప యోగంలోకి వస్తే బాగుంటుందని చర్చించుకుంటున్నారు ఇప్పటికైనా ప్రభుత్వ స్థాయి ఉన్నతాధికారులు గాని మండల స్థాయి నాయకులు గానీ తక్షణమే స్పందించి ప్రజలకు కూడా మంచినీటి వసతిని కల్పిస్తారని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు తమ్ము నీరు త్రాగాలి అంటే. తరువాత మళ్ళీ బస్టాండ్‌కి వచ్చి అక్కడ వాటర్ బాటిల్ కొనుక్కొని తాగాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఆఫీసు సముదాయంలోనే మంచినీటి వసతి ఏర్పాటు చేయాలని కోరుచున్నారు

# మహిళలు అన్నిరంగాల్లో ముందంజ వేయాలి : ఎమ్మెల్యే



మదనపల్లె,మేజర్ న్యూస్ : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సద్విని యోగం చేసుకొని మహిళలు అన్నిరంగాల్లో ముందంజ వేయాలని మదనపల్లి ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా ఆకాం క్షించారు.ఆదివారం పట్టణంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో లక్పతి దీదీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అట్టహాసంగా ప్రారంభించారు.ఇందులో భాగంగా మహిళలు స్వతహాగా చిన్నపరిశ్రమలు ఏర్పాటు చేసుకోవడానికి 45 మందికి గాను రూ.2.88 కోట్ల చెక్కును ఎమ్మెల్యే మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి కోసం ప్రధాని నరేంద్ర మోడీ,ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధిక ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. మహిళలు తమకు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని సమాజంలో ముందుకు సాగాలన్నారు. డ్వాక్రా మహిళలు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి లక్‌పతి దీదీలకు సన్మానం



చిన్నమండెం మేజర్ న్యూస్ చిన్నమండెం మండల. మహిళా సమాఖ్య కార్యాలయంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు రమణమ్మ ఆధ్వర్యంలో ప్రారంభించారు. సమావేశానికి మినిస్టర్ సతీమణి హారితమ్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమె మాట్లా డుతూ ప్రధాని,ముఖ్యమంత్రి అహర్నిశలు మహిళా సంక్షేమం, మహిళా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని వాటిని సంఘ సభ్యులు వినియోగించు కోవాలని, తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని తెలిపారు. ప్రతి మహిళా లక్షాధికారితో ఆగిపోకుండా కోటీశ్వర్లు కావాలని, అందుకు అనుగుణంగా మోడీ ప్రభుత్వం పని చేస్తోంది అని, ప్రతి ఒక్క మహిళా సభ్యురాలికి లబ్ది చేకూరుతుంది అని తెలియచేసారు. అనంతరం అజీవిక దీదీలకు, లక్‌పతి దీదిలకు సర్టిఫికెట్‌లు అంద చేయడం జరిగింది.

# 24 గంటలు అమ్ముతాం

(మొదటి పేజీ తరువాయి)

ఎవరు ఇస్తున్నారు అనేది అంతు పట్టకుండా ఉంది. ఇప్పటికైనా అధికారులు నిబంధనలమేరా బార్లు పనిచేసేలా చర్యలు తీసుకుంటారేమో చూడాలి.

**రెండింతల రేట్లు**

రాజంపేట బార్లలో నిర్ణీత రేట్ల కంటే రెండు రెట్లు అధికంగా విక్రయిస్తున్నారని పలువురు మందు బాబులు ఆరోపిస్తున్నారు. మామూలు సమయాల్లో నిర్ణీత రేట్లకే అమ్మినా, ఎన్నిక సమయం దాటిపోయినాక మాత్రం బార్ల యజమానులకు పండగే పండగ. వారి జోలికి ఎవరు వెళ్ళరు.వారిని ఎవరు ప్రశ్నించారు. ఇంకా వారికి హద్దు అదుపు ఏముంది, అధికారుల అలసత్వం, మందుబాబుల అమాయకత్వం కలసి రాజంపేటలో మద్యం వేలాపాల లేకుండా పారుతూనే ఉంది. మరి ఆ మద్యం మత్తులో మందు బాబులు ఒళ్ళుగుల్ల చేసుకుంటే, వారి మత్తును ఆసరాగా చేసుకుని బార్ల యజ మానులు మాయ చేస్తున్నారు. బార్ల యజమానుల మాయకి మందు బాబుల తో పాటు, అధికారులు కూడా పడిపోతున్నారా అని అనుమానాలు పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిబంధనల మేర బార్లు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లకు కౌన్సిలింగ్

## నేరస్థుల ఇళ్లలో తనిఖీలు

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు





కడప క్రైమ్. మేజర్‌న్యూస్ :ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ఆదివారం తెల్లవారుఝామున జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్ అధికారులు, సిబ్బంది కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. తనిఖీల్లో రికార్డులు లేని 86 ద్విచక్ర వాహనాలు, 3 కార్లు, 8 ఆటోలు స్వాధీనం చేసుకున్నారు. రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాత నేరస్థులు, అనుమానితుల ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి, అనుమానితుల సమాచారాన్ని డయల్ 100 ద్వారా పోలీస్ శాఖకు సమాచారం అందించాలని సూచించారు. కడప వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎర్రముక్కపల్లి లో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి రికార్డులు లేని 21 మోటార్ సైకిళ్ళు, ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. కడప టూ టౌన్ పరిధిలోని మాసాపేట, గౌస్ నగర్ లలో నిర్వహించిన కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లో 9 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. రౌడీ షీటర్లకు ట్రబుల్ మాంగర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ప్రొద్దుటూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అమృతా నగర్ లో నిర్వహించిన నాకాబందీ లో రికార్డులు లేని 42 ద్విచక్ర వాహనాలు, 3 కార్లు, రెండు ఆటోలు స్వాధీనం చేసుకున్నారు. మైదుకూరు సబ్ డివిజన్ అర్బన్ పి.ఎస్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ లో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లో రికార్డులు లేని 14 ద్విచక్ర వాహనాలు, 5 ఆటోలు స్వాధీనం చేసుకున్నారు. రౌడీ షీటర్లకు, ట్రబుల్ మాంగర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. జమ్మలమడుగు సబ్ డివిజన్ పరిధిలో తాళ్ల ప్రొద్దుటూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని టి.కోడూరు గ్రామంలో పలువురు ఫ్యాక్షనిస్టుల ఇళ్లలో క్షుణ్ణంగా తనిఖీలు చేసి కౌన్సిలింగ్ నిర్వహించారు.

# ప్రజా దర్బార్ ద్వారా సమస్యలు పరిష్కారం

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి, మేజర్ న్యూస్ : ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువ జన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం చిన్నమండెం మండలం, బోరెడ్డి గారిపల్లెలోని తమ నివాసం నందు రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ గత ఎన్నో ఏళ్లుగా రాయచోటి ప్రాంతంలో సమస్యలు పరిష్కారానికి నోచుకోక ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొనే వారని ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజా దర్బార్ కార్యక్రమంలో ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. అన్నమయ్య జిల్లాలో ఎక్కువగా గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలు ,భూ కబ్జాలు మీద అధికంగా ఫిర్యాదులు వస్తున్నాయని వీటిపై ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్యలు పరిష్క రించడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. మంత్రి జిల్లాకు వచ్చినప్పటి నుంచి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్క రిస్తున్నారు. ఎల్లవేళలా ప్రజలతో మమేకమై వారిని ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలు అక్కడి అక్కడే పరిష్కారం చూపడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# శ్రీకృష్ణ దేవాలయం విగ్రహ ప్రతిష్టలో మంత్రి మండిపల్లి



రాయచోటి, మేజర్ న్యూస్ : రాష్ట్రరవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదివారం రాయచోటి పట్టణంలోని మాసాపేట, ఇందిరమ్మ కాలనీ నందు శ్రీకృష్ణ దేవాలయం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులకు గ్రామ పెద్దలు, ప్రజలు ఘనంగా ఆత్మీయ స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం అర్చకులు భక్తిశ్రద్ధలతో ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఆలయ మండపం లో మంత్రి కి అర్చకులు వేదాశ్వీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమం లో ప్రజలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గౌతమ్‌కి సన్మానం



రాజంపేట, మేజర్ న్యూస్ లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గా ఎం గౌతమ్ నేడు నెల్లూరులో జరిగిన సమావేశంలో అంతర్జా తీయ లయన్స్ డైరెక్టర్ గోపాల రామకృష్ణ వారి క్యాబినెట్ మొత్తా నికి ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ రాజంపేట వారు గవర్నర్‌ని సన్మానించి అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా క్లబ్ సభ్యు లు మాట్లాడుతూ వీరి నాయకత్వంలో రాబోవు రోజుల్లో అనేక సేవా కార్య క్రమాలు నిర్వహించి ప్రజలకు మరింత చెరువు కావాలని కోరారు. కార్య క్రమంలో జిల్లా చైర్మన్ పోతుగుంట రమేష్‌నాయుడు రీజన్ చైర్మన్ గీతాంజలి రమణ లైన్స్ క్లబ్ అధ్యక్షులు నరసింహా రాజు జోన్ చైర్మన్ వై సుబ్రహ్మణ్యం రాజు లైన్స్ క్లబ్ సీనియర్ నాయకులు పిడికెట్టు నాగేశ్వరావు షేక్‌అబ్దుల్లా క్లబ్ కోశాధికారి నరసింహా పాల్గొన్నారు.

# దందాలు సాగిస్తే వీపు విమానం మోత మోగిస్తాం

## వైసిపి గుండాలకు ఎమ్మెల్యే మాధవి రెడ్డి హెచ్చరిక



కడప ఐటిఐ సర్కిల్, మేజర్‌న్యూస్: కడప నగరంలో కొన్ని ప్రాంతాలలో వైసీపీకి చెందిన గుండాలు దందాలు సాగిస్తున్నారని అటువంటి వారి వీపు విమానం మోత మోగిస్తామని ఎమ్మెల్యే మాధవి రెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కడప నగరం లో కొన్ని ప్రాం తాలలో ఇళ్ల ముందు మరి కొన్ని ప్రాంతాల్లో అరు బయట కూర్చొని దందాలు సాగిస్తున్నారని అటు వంటి వారి ఆటలు కట్టిస్తామన్నారు. ఎక్కువగా బిల్డప్ ఇస్తే తాట తీస్తామన్నారు. గుండాలు రౌడీలం వస్తదులం అంటే తోక కత్తిరిస్తామంటూ మండిపడ్డారు. మర్యాద ఇస్తే మర్యాధిస్తాం జాగ్రత్త అంటూ వైసిపి గుండాలను మరో మారు తీవ్ర స్థాయిలో హెచ్చరించారు.

# నేత్రదానం అనే బృహత్కార్యం ప్రతి కుటుంబం ఒక సంప్రదాయంగా అలవరచుకోవాలి

## మాజీ యం.యల్.సి రవీంద్రనాథ్ రెడ్డి



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం ఆధ్వర్యంలో టీడీపీ కార్యాలయంలో ఆదివారం జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు 2024 పోస్టర్‌లు ఆవిష్కరణ చేసిన మాజీ యం.యల్. సి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, తొండూరు టీడీపీ నాయకులు శివమోహన్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తూగుట్ల మధు, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజులు. ఈ సందర్భంగా మాజీ యం.యల్. సి రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఈ లోకాన్ని చూడలేక చీకటి ప్రపంచంలో ఉంటున్న అంధులకు వెలుగులు పంచే నేత్రదానం అనే బృహత్కార్యం దేవుడు మనిషికి ఇచ్చిన గొప్ప వరం అని కావున ప్రతి కుటుంబం నేత్ర దానానికి ముందుకు వచ్చి కుటుంబ సంప్రదాయం గా అలవరచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు, సేవాసమితి బృందం పాల్గొన్నారు.

# చిట్వేలి ఉపాధి హామీలో వేధిస్తున్న క్షేత్ర సహాయకుల కొరత




చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేద ప్రజల పాలిట సంజీవని అని ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు రైతులకు కూలీలకు ప్రజలకు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ఈ పథకం ముఖ్యమైనది రోడ్ల కిరువైపులా అవెన్యూ ప్లాంటేషన్ నిజం ఒకనాడుగా అశోకుడిని రోడ్ల కి ఇరువైపులా చెట్లు నాటించి ఎంతో గొప్ప చక్రవర్తిగా కీర్తించబడ్డాడు నేడు ఎవెన్యూ ప్లాంటేషన్ ద్వారా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో రాజుగుంట చెర్లోపల్లి కే కందుల వారి పల్లి రోడ్ల వెంబడి చెట్లు నాటించి వాటిని అభివృద్ధి పరిచారు కానీ నేడు ఉపాధి హామీ పథకంలో క్షేత్రస్థాయిలో కూలీలతో ప్రత్యక్ష సంబంధం కలిగి ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లు చిట్వేలి మండలంలో చాలా పంచా యతీలలో లేకపోవడం కూలీలకు అవగాహన కల్పించలేకపోవడం జరుగుతున్న దని ప్రజలు చర్చించుకుంటున్నారు నక్కలపల్లి, కేఎస్ అగ్రహారం సి కందుల వారిపల్లి నగిరిపాడు పంచాయతీలలో క్షేత్ర సహాయకులు లేకపోవ డం ఉపాధి హామీ పని అవరోధం కలుగుతుందని ప్రజలతో ప్రత్యక్షంగా టెక్నికల్ అసిస్టెం ట్లు కలవలేకపోతున్నారని అక్కడ కూలీలు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ పథకాన్ని సమర్థ వంతంగా నిర్వహించాలని సంకల్పంతో చర్యలు తీసుకుంటుంటే చిట్వేలి లో సిబ్బంది కొరత వాకింత ప్రజలకు ఇబ్బందికరంగానే ఉందని తక్షణమే మండల జిల్లా స్థాయి ఉన్నతాధికారులు క్షేత్ర సహాయకుల నియామకం పై ప్రత్యేక దృష్టి సారించాలని మండల ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు

# పండ్లు మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి

## ఆరోగ్యప్రదాయిని దానిమ్మపండు
## జ్ఞాపకశక్తిని పెంచే పండు దానిమ్మ పండు

పులివెందుల, మేజర్‌న్యూస్ : పండ్లు మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. రెగ్యులర్ పండ్లు తినేవారికి దానిమ్మ రసం తీసుకోవడంతో ఆరోగ్యానికి కి మేలు చేస్తుంది. ఇది క్యాన్సర్ ప్రమాదాన్ని కూడా జబ్బులు అంత తేలికగా దరిచేరవు. అందుకే.. వైద్యులు పండ్లను తినాలని చెబుతుంటారు. అల్జీమర్స్ వ్యాధి రాకుండా ఉండాలంటే దానిమ్మపండు తినాలి. దీనిసూచిస్తుంటారు. ఎందుకంటే. పండ్లలో పోషకాలతోపాటు వ్యాధులను విత్తనాలు అల్జీమర్స్ వ్యాధి అభివృద్ధిని నిరోధిస్తాయి. ఇంకా జ్ఞాపకక్తిని నివారించే లక్షణాలను కలిగి ఉంటాయి. అలాంటి ఫండ్లలో దానిమ్మ ఒకటి .దానిమ్మ పండు చాలా రుచిగా, తీపిగా ఉంటుంది. పండ్లు మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. రెగ్యులర్ పండ్లు తినేవారికి జబ్బులు అంత తేలికగా దరిచేరువు. అందుకే వైద్యులు పండ్లను తినాలని, సూచిస్తుంటారు. ఎందుకంటే, పండ్లలో పోషకలతోపాటువ్యాధులను నివారించే లక్షణాలను కలిగి ఉంటాయి. అలాంటి పండ్లలో దానిమ్మ ఒకటి.. దానిమ్మ పండు. చాలా రుచిగా, తీపిగా ఉంటుంది. ఇది అనేక వ్యాధుల నివారణకు కూడా ఉపయోగ పడుతుంది. రక్తహీనత, పలు సమస్యల నివారణకు దానిమ్మపండు తినాలని వైద్యులు సూచిస్తున్నారు. దానిమ్మ ప పండులో విటమిన్ సి.టి ఉంటాయి. ఇందులో మెగ్నీషియం, పొటాషియం, ఫానరస్, సెలీనియం, జింక్ పుష్కలంగా ఉన్నాయి. అయితేదానిమ్మ పండు తినడం వల్ల కలిగే ప్రయోజనాలతో పాటు, కొన్ని నష్టాలు కూడా ఉన్నాయి.

**దానిమ్మ తినడం వల్ల కలిగే లాభాలు, నష్టాలు ఏంటోతెలుసు కుందాం**

దానిమ్మలో యాంటీ అక్సిడెంట్ గుణాలు ఉన్నాయి. ఇతర పండ్ల రసాల కంటే దానిమ్మ రసంలో ఎక్కువ యాంటీ ఆక్సిడిపట్లు ఉంటాయి. ఇది! కణాలను దెబ్బతినకుండా కాపాడుతుంది, క్యాన్సర్ రాకుండా ఉండాలంటే దానిమ్మ పండు తినాలి. దానిమ్మ రసం క్యాన్సర్తో బాధపడే వారికి మేలు చేస్తుంది. ప్రొస్టేట్ క్యాన్సర్ కణాలను నిరోధించడానికి బలపరుస్తాయి. దానిమ్మ రసం పేగు



మంటనుతగ్గించడం ద్వారా జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. విరే చనాల సమస్య ఉంటే, దానిమ్మరసం తీసు కోవద్దని నిపుణులు సూచిస్తున్నారు. కీళ్ల (నొప్పులు, నొప్పి, ఇతర రకాల ఆర్థరైటిస్లకు దానిమ్మ రసం ప్రయోజనకర ంగా ఉంటుంది. దానిమ్మ గుండె జబ్బులకు కూడా మేలు చేస్తుంది. రక్తపోటు రోగులకు కూడా. దానిమ్మ రసం ప్రయోజనకరంగా ఉంటుంది. మధుమేహం ఉన్న వారు సైతం దానిమ్మ రసాన్ని తీసుకోవచ్చు. దానిమ్మ రక్తంలో చక్కెరను తగ్గించడంలో సహాయపడుతుంది. దానిమ్మ తినడం వల్ల కలిగే నష్టాలు తక్కువ రక్తపోటు, మధుమేహంతో బాధపడుతున్న వారు దానిమ్మ రసాన్ని తక్కువ మోతాదులో తీసుకోవాలి. విరేచనాలు అయ్యే సమయంలో కూడా. దానిమ్మ రసం తాగకూరదు. చర్మానికి దానిమ్మర సన్నీ రాసుకుంటే చాలా మందికి దురద, వాపులేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటుంది. దానిమ్మ ఎక్కువగా తీసుకుంటే.. మీ జీర్ణశయాంతర ప్రేగులను చికాకుపెడుతుంది.. ఇది జీర్ణవ్యవస్థను అడ్డుకుంటుంది. దానిమ్మను ఎక్కువగా తీసుకోవడం వల్ల కొన్ని సందర్భాల్లో వికారం, వాంతులు, కడుపునొప్పి, విరేచనాలు సంభవించవచ్చు.

# వినాయక చవితి వేడుకల సందడి జోరుగా సన్నాహాలు

పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ : పులివెందుల నియోజకవర్గ, పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో వినాయక చవితి వేడుకల సందడి మొదలైంది. ఆ మేరకు పట్టణములో,ప్రతి పల్లెలో వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ నిర్వాహకులు సన్నాహాలు ప్రారంభించారు. పండుగకు వారం రోజులు ముందే వినాయక చవితి వేడుకల నిర్వహణపై ఉత్సవ కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలు చర్చిస్తున్నారు. హైందవులు ఏడాదికి ఒకమారు అత్యంత ఘనంగా జరుపుకునే వేడుకల్లో వినాయక చవితి పండుగ కూడా ఒకటి. ముఖ్యంగా ఈ వేడుకల్లో మొదలుకొని పండు ముసలి వరకు పాల్గొనడం విశేషం. ఈ ఏడాది సెప్టెంబర్ 7వ తేదీన వినాయక చవితి పండుగ రానుంది. ఈ వేడుకల సందర్భంగా ముఖ్యంగా వినాయక ప్రతిమలను నెలకొల్పడం ఆనవాయితీగా వస్తోంది. పట్టణంలో, ప్రతి పల్లెలో వేడుకలు ఘనంగా నిర్వహిస్తారు. ముఖ్యంగా వినాయక చవితి పర్వదినం రోజున ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాలలో విగ్రహాలను నెలకొల్పి, మూడు రోజులు, ఐదు రోజులు, తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం నిమజ్జనానికి తీసుకెళ్లడంతో వేడుకలు ముగుస్తాయి. ఈ వేడుకలకు ఇతర ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు స్వగ్రామాలకు తరలివస్తారు, దీంతో గ్రామాలలో సందడి నెలకొంటుంది.



**నిమజ్జనానికి నీరు పుష్కలం**

గణేష్ నిమజ్జనానికి నీరు పుష్కలంగా ఉంది. లింగాల మండలం పార్లపల్లె సమీపంలోని పెంచికల బసిరెడ్డి చిత్రావతి జలాశయం నీటితో కళకళలాడుతోంది. లైలాపురం బ్రిడ్జి వద్ద కూడా నీరు పుష్కలంగా ఉన్నాయి. తొండూరు మండలం ఇనుగనూరు సమీపంలో ఉన్న వంకలో మీరు పుష్కలంగా ఉన్నాయి. దీంతో మండల పరిధిలో చెరువులు కుంటలు చెక్ డ్యాములు నీటితో కలకలలాడుతున్నాయి. ఈ దఫా కూడా నిమజ్జనం వేడుకలకు సంబంధించి ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదు. వినాయక చవితి వేడుకల్లో గణేష్ నిమజ్జనం ప్రత్యేకత చాటుతుంది. రంగులు చల్లుకోవడం నృత్య విన్యాసాలు డప్పు వైద్యాలు ఆకట్టుకుంటాయి. ఏడాది పొడవునా ఆపదలను తొలగించి సకల శుభాలు, అష్టైశ్వర్యాలు, భోగభాగ్యాలు ప్రసాదించాలని, ముఖ్యంగా కరోనా వంటి విపత్కర పరిస్థితులు దరిదాపుల్లోకి కూడా చేరకుండా పని విఘ్నేశ్వరుని వేడుకుంటారు. ఆ మేరకు భక్తుల ఆకాంక్షలు నెరవేరాలని ఆశిద్దాం. ఇప్పటికే పట్టణాలలో వినాయకుని విగ్రహాలు అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయి.

# నిరాశ్రయుల ఆశ్రమంలో కోనయ్య పుట్టినరోజు వేడుకలు

కడప మేజర్‌న్యూస్ : ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం గ్రా వ్యవస్థాపకులు జాతీయ చైర్మన్ కాసల కోనయ్య పుట్టినరోజు సందర్భంగా కడప జిల్లా చైర్మన్ గ్రా కమిటీ ఆధ్వర్యంలో కడపలోని నిరాశ్రయుల గృహం నందు కేక్ కటింగ్ చేసి అక్కడ ఉన్న వృద్ధులకు పండ్లు పంచడం జరిగింది, కడప జిల్లా చైర్మన్ లోకేష్ మాట్లాడుతూ మానవుడు తన హక్కులు తెలుసుకొని జీవించాలని, హక్కుల గురించి తెలుపుతూ పోరాటాలు చేస్తూ, అవేర్నెస్ కల్పిస్తూ, పలు రకాల సేవా కార్యక్రమాలు చేస్తూ ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్న జాతీయ చైర్మన్ కాసల కోనయ్య 50 జన్మదిన సందర్భంగా నిరాశ్రయుల ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు జరిపి కేక్ కటింగ్ చేసి, పండ్లు పంచడం జరిగిందన్నారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక విభాగ చైర్మన్ తాళ్లపాక ఓబులేసు, రాయలసీమ రీజినల్ చైర్మన్ ఎన్ సురేష్ బాబు, రాయలసీమ రీజినల్ మీడియా చైర్మన్ జి రాఘవ, రాయలసీమ రీజనల్ కోఆర్డినేటర్



సుబ్బరామయ్య, మైనార్టీ విభాగ చైర్మన్ జాకీర్ హుస్సేన్, మైనార్టీ వైస్ చైర్మన్ గౌస్ మొహిద్దీన్, ప్రధాన కార్యదర్శి ఇరగయ్య, కడప కార్యదర్శి నరసింహా, కమలాపురం ప్రధాన కార్యదర్శి చెన్నకేశవులు గ్రా జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ సీ.ఐ.ని కలిసి అభినందనలు తెలిపిన దివ్యాంగులు



పులివెందుల మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణానికి అర్బన్ సీఐగా నూతనంగా పదవిబాధ్యతలు స్వీకరించిన జీవన్ గంగానాథ్ బాబును ఏపీ దివ్యాంగుల నెట్ వర్క్ ఆధ్వర్యంలో వికలాంగులు స్థానిక పోలీస్ స్టేషన్ లో కలి సి దుశ్శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ దివ్యాంగుల నెట్వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి మాట్లాడుతూ, సమాజంలో వివక్షతకు గురైన అనాధలు, పేదలు, దివ్యాంగులకు చట్టపరంగా వారికి సంపూర్ణ హక్కుల పరిరక్షణకు, సమాన అవకాశాల కల్పనకు కృషిచేయా లని, దివ్యాంగులపై జరుగుతున్న అత్యాచారాలను, అసమానతలను అరికట్టి , వారికి పోలీసుశాఖ ద్వారా భరోసా కల్పించాలని, వికలాంగుల హక్కుల చట్టం - 2016 ప్రకారం దివ్యాంగుల హక్కులకు భంగం కలిగిస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు. అనంతరం పట్టణ ఎస్సై నారాయణను కలిసి వికలాంగుల హక్కుల చట్టం పుస్తకాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు రఘునాథ రెడ్డి, కార్యదర్శి ఆర్. వెంకటసుబ్బయ్య, కార్యవర్గ సభ్యులు సిద్ధారెడ్డి, వెంకటరెడ్డి, వెంకటరామి రెడ్డి, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# అసైన్డ్ భూములపై జీవో నెంబర్ 596 రద్దు చేయాలి

## వ్య.కా.సం. జిల్లా ప్రధాన కార్యదర్శి

పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : వైసిపి ప్రభుత్వం అసైన్డ్ భూములకు 20 సంవత్సరాలు అనుభవంలో ఉన్న వారందరికీ ఫ్రీ హెూల్డ్ కింద రిజిస్ట్రేషన్ అనుమతిస్తూ జీవో నెంబర్ 596 ను విడుదల చేశారని, అది అసైన్డ్ భూములకు చట్ట వ్యతిరేకమైన చర్య అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వేష్ ,జిల్లా ఉపాధ్యక్షులు వీరయ్య డిమాండ్ చేశారు. ఆదివారం



పోరుమామిళ్ల పట్టణంలో విలేకరుల సమావేశం వారు మాట్లాడుతూ ప్రభుత్వ భూములు అసైన్డ్ చట్టపకారం రిజిస్ట్రేషన్ కు ఫ్రీ ఓల్డ్ కింద అనుమతించడం 9/77 చట్టానికి విరుద్ధమని అన్నారు. ఇప్పటికే గ్రామాలలో ప్రభుత్వ భూములు కలసపాడు, కాశినాయన, బి కోడూరు, అట్లూరు, ఒంటిమిట్ట, సిద్ధవటం, గోపవరం, మఠం, పెండ్లిమర్రి మండలాలలో భారీగా అనర్హులు స్థానికేతర్లు పెద్ద ఎత్తున ప్రభుత్వ భూములు వాళ్ళ ఆక్రమణలో ఉన్నాయన్నారు. ఆ భూములను గత ప్రభుత్వం ఫ్రీ ఓల్డ్ కింద రిజిస్ట్రేషన్ చేస్తామని ప్రకటించడం దుర్మార్గమన్నారు. అసైన్మెంట్ చట్టాన్ని శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పలుకుబడి కలిగిన వారు వారి అనుచరులకు బంధువులకు డబ్బున్న వారికి రెవెన్యూ అధికారులతో లాలూచీపడి మొత్తం భూములన్నీ కట్టబెట్టుకున్నారన్నారు. ఈరోజు రిజిస్ట్రేషన్ వారికే చేస్తామన్నడం చట్టాన్ని ఉల్లంఘించడమే అని అన్నారు. ఆ భూములను రెవెన్యూ అధికారులు అగ్రవర్ణాలకు, అనర్హులకు ఫ్రీ ఓల్డ్ కింద రిజిస్ట్రేషన్ చేస్తామని తెలపడం సరైనది కాదన్నారు. దళితుల భూములను వారికి తిరిగి ఇప్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల భవిష్యత్తులో పెద్ద ఎత్తున వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని తెలియజేశారు.